హైదరాబాద్ వార్త

30 రిజిస్టర్ పార్టీలు.. 51 మంది స్వతంత్రులు

- జూబ్లీ ఉపఎన్నికల నామినేషన్ల పరిశీలనలో మిగిలిన అభ్యర్థులు

జూబ్లీహిల్స్, అక్టోబరు 23, ప్రభాతవార్తః

జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల ప్రక్రియ ముగిసిన అనంతరం పరిశీలనలో నిలిచిన రిజిస్టర్ పార్టీల, స్వతంత్ర అభ్యర్థుల వివరాలను అధికారులు ప్రకటించారు. ఇందులో భాగంగా కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలతోపాటు 27 రిజిస్టర్ పార్టీలకు చెందిన అభ్యర్థులు మిగిలారు. ఇందులో తెంలగాణ రాష్ట్ర పునర్నిర్మాణ సమితి, అన్న వైస్సార్ కాంగ్రెస్ పార్టీ, ఆల్ ఇండియా కిసాన్ జనతా పార్టీ, ప్రజావెలుగు పార్టీ, అలయన్స్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ పార్టీ, తెలంగాణ ప్రజా జీవన రైతు పార్టీ, సోషలిస్టు పార్టీ(ఇండియా), నవరంగ్ కాంగ్రెస్ పార్టీ, జాతీయ జనసేన పార్టీ, అంబేడ్కర్ నేషనల్ కాంగ్రెస్, శివసేన(ఉద్ధవ్ బాలసాహెబ్ తాక్రే), ఎంసిపిఐ, యుగ తులసి పార్టీ, ఆల్ ఇండియా మజ్లిస్-ఇ-ఇత్తిహాద్-ఇ-మిలత్, తెలుగు రాజ్యాధికార సమితి పార్టీ ఉన్నాయి. వీటితోపాటు రైట్ టు రీకాల్ పార్టీ, తెలంగాణ సకలజనుల పార్టీ, ఆల్ఇండియా జైహింద్ పార్టీ, విద్యార్థుల రాజకీయ పార్టీ, మజ్లిస్ మర్కజ్-ఇ-సియాసీ పార్టీ, అఖిల భారతీయ ముస్లిం లీగ్(సెక్యులర్), తెలంగాణ రిపబ్లికన్ పార్టీ, జై స్వరాజ్ పార్టీ, విడుతలై చిరుతైగల్ కచ్చి, ఇండిపెండెంట్ నేషనల్ ఫ్రంట్, నేషనల్ కాంగ్రెస్ పార్టీ, రెవల్యూషనరీ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా(రసిక్ భట్) పార్టీలు ఉన్నాయి.

కాగా 51 మంది స్వతంత్రులు ఉన్నారు. వీరిలో రిజిస్టర్ పార్టీల నుంచి, స్వతంత్రుల నుండి ఎంతమంది బరిలో నిలుస్తారనేది శుక్రవారం (నేడు) నామినేషన్ల ఉపసంహరణ నేపథ్యంలో తేలనుంది.

జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో ఈ ఓటర్లే కీలకం

- ఇతర రాష్ట్రాల ఓటర్ల సంఖ్య అధికమే

- 20 ఏళ్ల నుంచి 49 ఏళ్ల ఓటర్లు అత్యధికం

జూబ్లీహిల్స్, అక్టోబరు 23, ప్రభాతవార్తః

జూబ్లీహిల్స్ నియోజకవర్గం జీహెచ్ఎంసీ పరిధిలో అతి పెద్ద నియోజకవర్గాలో ఒకటి. ఇంత పెద్ద నియోజకవర్గంలో ఎన్నికల సమయంలో దాదాపు 45 నుండి 50 శాతం మేర పోలింగ్ నమోదవుతుంది. అయితే ఇంతపెద్ద నియోజకవర్గంలో కొన్ని వర్గాలు ఎన్నికల్లో విజయాన్ని చేకూర్చడంలో ప్రధాన పాత్ర పోషించనున్నాయి. దీనికితోడు ఈ సారి ఎన్నికల్లో యువత ఓటు ఇక్కడ ప్రధానంగా కనిపిస్తుంది.ఈ క్రమంలోనే ఆయా వర్గాలను ప్రసన్నం చేసుకొనేందుకు అభ్యర్థులు తమతమ ప్రయత్నాలను ఇప్పటి నుంచే ప్రారంభించారు.



వీరిదే మెజార్టీ..

జూబ్లీహిల్స్ నియోజకవవర్గంలో ఉన్న ఓటర్లలో మొదటి స్థానంలో నిలిచేది మైనార్టీలు. దాదాపు 1.15 లక్షల నుంచి 1.20 లక్షల మంది మైనార్టీలు ఇక్కడ ఓటర్లుగా ఉన్నారు. అనంతరం క్రిస్టియన్లు ఇక్కడ దాదాపు 35వేల నుంచి 40వేల మధ్యలో ఉన్నారు. కమ్మ సామాజికవర్గానికి చెందిన వారు దాదాపు 28వేల మంది, ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వారు దాదాపు 23వేల మంది ఉన్నారు. ఇక రెడ్డి సామాజిక వర్గం దాదాపు 3 నుండి 4 వేలు, బ్రహ్మణులు దాదాపు 2 వేల నుంచి 3 వేల మంది ఉన్నారు. వన్నారు కాపు సామాజిక వర్గం దాదాపు 20 ఎ వేల మంది, యాదవ సామాజి కవర్గం దాదాపు అయిదారు వేలు ఉన్నట్లు గతంలో చేసిన అధ్యయనాలు చెబుతున్నాయి.

ఇతర రాష్ట్రల వారు..

జూబ్లీహిల్స్ నియోజకవర్గం దాదాపు 80 శాతం బస్తీలతో, చిన్న చిన్న ప్రాంతాలతో కలిసి ఉంది. ఈ నియోజకవర్గంలో అత్యధికంగా మధ్యతరగతి, అల్పాదాయ వర్గాలు ఎక్కువగా ఉంటాయి. ప్రధానంగా రోజువారి పనులు చేసే కార్మికులు, శ్రామికులు సైతం ఇక్కడ అధికంగా ఉంటారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండివచ్చి ఇక్కడ స్థిరపడిన వారితోపటు ఉత్తరప్రదేశ్, బీహార్, మధ్య ప్రదేశ్, రాజస్థాన్, కర్ణాటక ప్రాంతాల నుంచి ఇక్కడికి వచ్చి స్థిరపడిన వారు చాలా మంది ఉన్నారు. వీరంతా బోరబండ, రహ్మత్‌నగర్ డివిజన్ ప్రాంతాల్లో ఎక్కువగా ఉన్నారు. వీరిలో చాలా మంది ఇక్కడే ఓటర్లుగా ఉన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వారి ఓట్ల సంఖ్య ఇక్కడ దాదాపు పదివేల వరకు ఉన్నట్లు పలు రాజకీయ పార్టీలు సైతం అంచనా వేస్తున్నాయి.

యువతనే కీలకం

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఉన్న దాదాపు 3.92 లక్షల ఓటర్లలో ఈ సారి యువత ప్రధాన పాత్ర పోషించను న్నారు. వయసుల వారీగా అధికారులు వేసిన లెక్కల ప్రకారం వారే ఎక్కువ సంఖ్యలో ఉన్నట్లు గుర్తించారు. 20-29 ఏళ్ల వయసు వారు 18.20శాతం,30-39 ఏళ్ల ఓటర్లు 24.30శాతం,40-49 ఏళ్లఓటర్లు21.90శాతంగా ఉన్నారు.అధికారులు చెబుతున్న లెక్కల ప్రకారం.వయసుల వారీగా ఓట్ల సంఖ్య ఇలా ఉంది.

నియోజకవర్గం స్వరూపం ఇది..
జూబ్లీహిల్స్ నియోజకవవర్గంలో..
మొత్తం ఓటర్లు : 3,98,982
పురుష ఓటర్లు : 2,07,367
మహిళా ఓటర్లు : 1,91,590
ఇతరులు : 25
పోలింగ్ కేంద్రాలు : 407
లొకేషన్లు : 139

ఉస్మానియా నూతన భవన నిర్మాణ పనులు వేగంగా జరగాలి

-పనుల స్థితిగతులపై అధికారులు నిరంతరం పర్యవేక్షించాలి

-స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్

నిర్మాణపనులను పరిశీలిస్తున్న వికాస్‌రాజ్, నరేంద్రకుమార్, కలెక్టర్ హరిచందన తదితరులు

హైదరాబాద్, అక్టోబరు 23,ప్రభాతవార్త:

ఉస్మానియా ఆసుపత్రి నూతన భవన నిర్మాణ పనులు వేగవంతం చేయాలని, అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ అధికారులను ఆదేశించారు. ఈమేరకు గురువారం గోషామహల్‌లో నూతనంగా నిర్మిస్తున్న ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణ పనులను వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ క్రిస్టినా జెడ్ చోంగ్తూ, ఎస్పీడీసీఎల్ ఎండి ముషారఫ్ అలీ, జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి, మెడికల్ అండ్ హెల్త్ డైరెక్టర్ నరేంద్ర కుమార్, ఆర్ అండ్ బి చీఫ్ ఇంజనీర్ రాజేశ్వర్ రెడ్డి లతో కలసి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వికాస్‌రాజ్ మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలతో ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతంగా జరగాలని సంబంధిత శాఖ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. అలాగే ఈ ప్రాంతంలో గల పెట్రోల్ బంక్, పోలీస్ భవనం అలాగే సబ్ స్టేషన్‌ను ప్రభుత్వం మార్గదర్శకాలకు అనుగుణంగా ఖాళీ చేయించి తదుపరి చర్యలు చేపట్టాలని సూచించారు. అదేవిదంగా ఆసుపత్రి భవంతుల వివరాలు, పార్కింగ్, విద్యుత్, అప్రోచ్ రోడ్లు, నీటి సదుపాయాలకు సంబంధించిన మ్యాప్ లను పరిశీలించారు. అలాగే ఆసుపత్రి నిర్మాణ పనులతో పాటు సంబంధిత పనులను ఎప్పటికప్పుడు సంబంధిత శాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సంబం ధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి. ముకుంద రెడ్డి, డీసీపీ రక్షిత మూర్తి, మెగా సిజిఎం శ్రీనివాస్, విద్యుత్ శాఖ ఎస్. సి నర్సింగరావు, జిహెచ్ఎంసి, పోలీస్, ఆర్ అండ్ బి, పౌరసరఫరాల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఇందిరాపార్కు వద్ద 'బిసిల మహాధర్నా'

సైఫాబాద్, అక్టోబరు 23 ప్రభాతవార్త: రాష్ట్రంలో బిసిలకు విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్‌లు లభించకపోతే బిసి ఉద్యమం మరింతగా ఉధృతం మారుతుందని పలువురు బిసి నేతలు హెచ్చరించారు. ఇందులో భాగంగా ఈ నెల 24వ తేదీ శుక్రవారం ఇందిరాపార్కు వద్ద 'బిసిల మహాధర్నా' జరుగుతుందని బిసి నేతలు చెప్పారు. బిసి రిజర్వేషన్‌ల సాధన సమితి ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో బిసి జాతీయ కమిషన్ మాజీ ఛైర్మన్ జస్టిస్ వి.ఈశ్వరయ్య, బిసి మేధావుల ఫోరం ఛైర్మన్ చిరంజీవులు, బిసి,ఎస్సీ,ఎస్టీ జెఎసి రాష్ట్ర కన్వీనర్ డా.విశారదన్ మహారాజ్, బిసి పొలిటికల్ ఫ్రంట్ ఛైర్మన్ బాలగౌని బాల్‌రాజ్‌గౌడ్, ఫ్రంట్ రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్నగౌడ్ మాట్లాడారు. అసెంబ్లీలో ప్రభుత్వం బిసి బిల్లు ప్రవేశపెట్టి చేతులు దులుపుకుందని, ఆ బిల్లుకు అన్ని పార్టీలు మద్దతు తెలిపి, ఆ తరువాత మాట మార్చాయని, బిసిలకు న్యాయం జరగాలంటే తమిళనాడు తరహాలో రిజర్వేషన్‌ల బిల్లును రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్డ్‌లో చేర్చాలని వారు డిమాండ్ చేశారు. 9వ షెడ్యూల్డ్ ఏకైక మార్గమని, చట్టాలు కోర్టుల్లో నిలబడవని ప్రభుత్వానికి తెలుసునని, రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్ళి కేంద్రంపై వత్తిడీ తీసుకురావాలని, బిసి ఉద్యమాన్ని తెలంగాణ ఉద్యమం కంటే పది రేట్లు ఎక్కువగా ఉద్యమం చేస్తామని వారు హెచ్చరించారు.

అయ్యప్పస్వామి మాలధారణ సన్మార్గంలో నడిపిస్తుంది

: ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

అయ్యప్ప స్వాముల యాత్రను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

సికింద్రాబాద్, అక్టోబర్ 23 ప్రభాతవార్తః

అయ్యప్పస్వామి మాలధారణ సన్మార్గంలో నడిపిస్తుందని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ చెప్పారు. గురువారం సికింద్రాబాద్‌లోని నామాల గుండు లో గల శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయం వద్ద అశోక్ గురు స్వామి ఆధ్వర్యంలో శబరిమల కు కాలినడకన వెళ్ళే అయ్యప్ప స్వాముల యాత్రను ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రారంభించారు. ముందుగా ఆంజనేయ స్వామిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పద్మారావు నగర్ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జి గుర్రం పవన్ కుమార్ గౌడ్, ఆలయ నివీ శ్రీనివాస్, నాయకులు బన్సీలాల్ పేట డివిజన్ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు, బాలరాజ్ యాదవ్, శైలేందర్, మహేందర్ గౌడ్, మిట్టపల్లి బాబూరావు, సురేష్, సుధాకర్, శ్రీనివాస్, సాగర్ ముదిరాజ్ ఉన్నారు.

బస్తీబాట పట్టిన సిఎండీ ముషారఫ్ ఫరూఖీ

.జనరల్ బజార్ సెక్షన్‌లో బస్తీబాట కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణా విద్యుత్ సంస్థ ఛైర్మన్,ఎండీ ముషరాఫ్ ఫరూఖీ.

బేగంపేట అక్టోబరు 23,ప్రభాతవార్త

రాంగోపాల్‌పేట డివిజన్ పరిధిలోని జనరల్ బజార్ సెక్షన్ లో దక్షిణ తెలంగాణా విద్యుత్ సంస్థ ఛైర్మన్,మేనేజింగ్ డైరక్టర్ ముషరాఫ్ ఫరూఖీ గురువారం సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలోని ప్యారడైజ్ డివిజన్ లో బస్తీ బాట కార్యక్రమం నిర్వహించారు.గత కొన్ని సంవత్సరాల నుంచి జనరల్ బజార్ సెక్షన్ లోని బర్డన్ కౌంపౌండ్ బస్తీలో విద్యుత్ సమస్యలతో సతమతమవుతున్నారు.బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా విద్యుత్ సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టారు.నూతనంగా 5 విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి లోడ్ డివైడ్ చేస్తున్న పనులను సంస్థ ఛైర్మన్ ఫరూఖీ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలోని ప్రధాన రహదార్లలో విద్యుత్ పంపిణీ వ్యవస్థను ఆధునీకరించడంలో భాగంగా పోల్ మౌంటెడ్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నామని సీఎండీ అన్నారు.ట్రాన్స్‌ఫార్మర్లు తక్కువ ఎత్తులో ఉండటం వల్ల ప్రమాదాలు జరుగుతుండటం,కాంక్రీట్ ఫౌండేషన్ ప్రాంతాల్లో ప్రజలు చెత్త వేయడం వల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయని,వాటిని పరిష్కరించేందుకు పోల్ మౌంటెడ్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు.బర్ధన్ కాంపౌండ్‌లో బస్తీ బాటలో భాగంగా చేస్తున్న పనుల వల్ల తమ సమస్యలు పరిష్కారం అవుతుండటం ఎంతో సంతోషంగా ఉందని కాలనీ వాసులు సంతోషం వ్యక్తం చేసారు.ఎన్నో సంవత్సరాల నుంచి పరిష్కారం కాని సమస్యలు బస్తీ బాట కార్యక్రమం వల్ల పరిష్కారం కావడంపై వారు హర్షం వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ సర్కిల్ ఎస్ఈ గోపయ్య,డీఈ బ్రహ్మానందం,ఏడీఈ దుర్గా ప్రసాద్,సెక్షన్ ఏఈ కాసం రవికుమార్ పాల్గొన్నారు.

గోవుల స్మగ్లింగ్‌పై నిగ్గు తేల్చాలి

: బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు

గోషామహల్,అక్టోబర్ 23ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో గోహత్య నిషేద చట్టాలను అమలు చేయడంలో గత,ప్రస్తుత ప్రభుత్వాలు ఘోరంగా విఫలం చెందినట్లు తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కె.రామచంద్రరావు తెలిపారు.మేడ్చల్‌లో గోరక్షకుడిపై కాల్పులకు తెగబడిన ఇబ్రహీంపైకఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ నిరసనకు దిగిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావుతోబిజెపి నాయకులను అరెస్ట్ చేసి గోషామహల్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.ఈసందర్భంగా గోషామహల్‌నియోజకవర్గం బిజెపి నాయకులు డి.గోపాల్‌జీ,కార్పొరేటర్ లాల్‌సింగ్,అనిల్ తదితరులు ఉన్నారు.కాగా గోల్కొండ బిజెపి జిల్లా అధ్యక్షులు టి.ఉమామహేందర్‌ను అరెస్ట్ చేసి చిక్కడ్‌పల్లి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. గోవులను రక్షించాలని కోరిన గోరక్షకుడిపై కాల్పు జరిపిన వారిన్ని అరెస్ట్ చేయకుండా చట్టాన్ని రక్షించాలని కోరిన బిజెపి నాయకులను,కార్యకర్తలను అరెస్ట్ చేయడం ఎంత వరకు సమంజసమన్ని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.మధ్యాహ్నం తరువాత సొంత పూచికత్తు విడుదల చేశారు.

135 నామినేషన్లకు ఆమోదం

- నేడు ఉపసంహరణకు అవకాశం

జూబ్లీహిల్స్, అక్టోబరు 23, ప్రభాతవార్తః జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నామినేషన్ల పరిశీలన ప్రక్రియ గురువారం తెల్లవారుజాము వరకు కొనసాగింది. ఉప ఎన్నికలకు సంబంధించి మొత్తం 211 మంది అభ్యర్థులకు సంబంధించి 321 నామినేషన్లు దాఖలయ్యాయి. ఇందులో భాగంగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి సాయిరాం ఆధ్వర్యంలో మంగళ, బుధవారాలు నామినేషన్ల స్క్రూటినీ (పరిశీలన) నిర్వహించారు. ఈ పరిశీలన శుక్రవారం ఉదయం 3.45 గంటల వరకు కొనసాగింది. ఇందులో భాగంగా మొత్తం మొత్తం 211 అభ్యర్థులకు సంబంధించి 135 నామినేషన్లు ఆమోదం పొందగా 130 మంది అభ్యర్థులకు సంబంధించి 186 నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. ఎన్నికల నిబంధనల మేరకు ఈ నెల 24(నేడు) నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం కల్పించారు. దీంతో 81 మందిలో ఎంతమంది బరిలో నిలుస్తారనేది శుక్రవారం స్పష్టం కానుంది. ఇక నామినేషన్లు తిరస్కరణకు గురైన కొందరు అభ్యర్థులు రిటర్నింగ్ కార్యాలయం ముందు గురువారం ఆందోళన నిర్వహించారు. తమ నామినేషన్ల తిరస్కరణకు సహేతుక కారణాలు చెప్పకుండా తిరస్కరించారని వారు ఆరోపించారు.

ఎన్నికల ఫిర్యాదులపై వెంటనే స్పందించాలి

-ప్రచార ఖర్చులను పకడ్బందీగా నమోదు చేయాలి

-అధికారులకు ఎన్నికల పరిశీలకులు రంజిత్ కుమార్ సింగ్ సూచన



కంట్రోలరూంను పరిశీలిస్తున్న రంజిత్‌కుమార్‌సింగ్, ఓంప్రకాశ్ త్రిపాఠి, సంజీవ్‌కుమార్ లాల్, ఆర్.వి.కర్ణన్ తదితరులు

హైదరాబాద్, అక్టోబరు 23,ప్రభాతవార్త:

జూబ్లీ హిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికలో కంట్రోల్ రూం కు వచ్చే ఎన్నికల ఫిర్యాదులు, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘనల పై వెంటనే స్పందిస్తూ....ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా జరిగేలా చూడాలని ఎన్నికల సాధారణ పరిశీలకులు రంజిత్ కుమార్ సింగ్ అధికారులకు సూచించారు.జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎంసీఎంసీ, ఎలక్ట్రానిక్ మీడియా మానిటరింగ్ రూమ్, ఎంసీసీ కంట్రోల్ రూం, 1950 ఫిర్యాదుల కేంద్రంను గురువారం, పోలీస్ పరిశీలకులు ఓం ప్రకాశ్ త్రిపాఠి, వ్యయ పరిశీలకులు సంజీవ్ కుమార్ లాల్, జిల్లా ఎన్నికల అధికారి జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా రిజిస్టర్‌ల నిర్వహణ, నమోదులను పరిశీలించారు.ఎన్నికలకు సంబంధించి కంట్రోల్ రూంకు, సి - విజిల్, 24,7 కంట్రోల్ రూం కు వచ్చే ఫిర్యాదులు, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ కంట్రోల్ ఉల్లంఘనలపై వెంటనే స్పందిస్తూ క్షేత్ర స్థాయి బృందాలకు సమాచారం అందిస్తూ సత్వర చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి ఆర్ వి కర్ణన్ తెలిపారు.షెడ్యూల్ విడుదలైన నాటి నుంచి ఇప్పటి వరకూ నిబంధనలకు విరుద్ధంగా తరలిస్తున్న 2 కోట్ల 75 లక్షలకు పైగా నగదు స్వాధీనం చేసుకున్నామని పదికి పైగా కేసులు నమోదు చేశామని తెలిపారు.జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నిక స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా, శాంతియుతంగా జరిగేలా ఎన్నికల అధికారులు కలిసికట్టుగా పని చేయాలని రంజిత్ కుమార్ సూచించారు. ఈకార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఎన్నికల విభాగం అదనపు కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్,ఎంసీసీ నోడల్ అధికారి నరసింహారెడ్డి,చీఫ్ ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్ పి. వెంకటేశ్వర్ రెడ్డి, మీడియా నోడల్ అధికారి, మామిండ్ల దశరథం, కంట్రోల్ రూమ్ ఓఎస్డి అనురాధ ,తదితరులు ఉన్నారు.

అధ్వానంగా రోడ్లు..పట్టించుకోని ప్రజాప్రతినిధులు

-రోడ్లకు వెంటనే మరమ్మతులు చేపట్టాలి : స్థానికులు

-వాగ్దానాలు తప్ప...పనులు లేవు

-మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బిజెపి అధ్యక్షుడు సూరెడ్డి వినయ్ రెడ్డి

గగన్ పహాడ్ మెయిన్ రోడ్డు దుస్థితి

గగనపహాడ్ మెయిన్ ఎంట్రన్స్ రోడ్డు దృశ్యం

అత్తాపూర్ అక్టోబరు23,ప్రభాతవార్త :

రహదారులను అభివృద్ధి చేసి రవాణా సౌకర్యాన్ని మెరుగుపరచాలనే ప్రభుత్వ లక్ష్యం క్షేత్రస్థాయిలో నెరవేరడం లేదు.రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో పలు రోడ్ల దుస్థితికి చేరిన పట్టించుకునే నాథుడే కరవయ్యాడు.ముఖ్యంగా మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లో పలు కాలనీలలో రోడ్లు అధ్వానం స్థితికి చేరి ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్న చర్యలు తీసుకోవాల్సిన ప్రజాప్రతినిధులు, అధికారులు అటూ వైపు కన్నెత్తి చూడడం లేదని పలు విమర్శలు వెల్లువెతుతున్నాయి.

ఏక్కడ చూసినా అదే పరిస్థితి :

మైలదేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని గగన్‌పహాడ్,వాంబేకాలనీ ,ఆరంఘర్, తదితర ప్రాంతాలలో ఏ రోడ్డు చూసినా కంకర తేలడంతో పాటు గుంతల మాయంగా మారింది.ఆ రోడ్లపై ప్రయాణికులు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.పలు మార్లు రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రయాణికులు గాయాల పాలైనా ప్రజాప్రతినిధులు,అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

రోడ్లకు మరమ్మతులు చేయాలి : స్థానికులు

గగన్‌పహాడ్‌లో తారు దెబ్బతిని ఏళ్లు గడుస్తున్నా తారు లేచిపోతున్నా నూతన రోడ్ల నిర్మాణాలు చేపట్టకపోగా,కనీసం మరమ్మతులకు నోచుకోవడం లేదని గుంతలు రహదారులపై ఇబ్బందుల మధ్య నిత్య వేల సంఖ్యలో వాహనాదారులు రాకపోకలు సాగిస్తూ ప్రమాదాల బారిన పడుతున్నారని స్థానిక ప్రజాప్రతినిధులు చోరవ చూపి రోడ్లను బాగా చేయించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

వాగ్దానాలు తప్ప..పనులు లేవు : సూరెడ్డి వినయ్ రెడ్డి

మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లోని పలు కాలనీల రోడ్లు అధ్వానంగా మారిన స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఎలాంటి చర్యలు తీసుకోవం లేదని ఆయన వాగ్దానాలతో మాత్రమే సరిపెడుతున్నారని పనులు చేయడం లేదని వాపోయారు. గగన్‌పహాడ్ ప్రాంతంలో రోడ్లపై కంకర తేలి ప్రమాదాలు జరుగుతున్న 2007 నుండి కొత్త రోడ్లు వేయకపోవడమే కాకుండా మరమ్మతు పనులు కూడా చేయడం లేదని గగనపహాడ్ ఇండస్ట్రీయల్ రూట్లకు కొత్త రోడ్లు వేస్తూ గ్రామ రోడ్లను మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. సన్నిహితుల, వ్యాపారస్తుల కోసం ఎమ్మెల్యే పనిచేస్తున్నాడని పేదల కోసం కాదని పేర్కొన్నారు.సంబంధిత అధికారులు ప్రజప్రజానితిధులు వెంటనే స్పందించి రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు.

బలహీనవర్గాల నాయకులందరూ ఏకమవ్వాలి

టిడిపి సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు సాయిబాబా

సమావేశంలో మాట్లాడుతున్న సాయిబాబా

ముషీరాబాద్, అక్టోబర్ 23, ప్రభాతవార్త: బలహీన వర్గాల నాయకులందరూ ఏకమై కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా పిలుపునిచ్చారు. గురువారం లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌కు బలహీన వర్గాల పట్ల ఏనాడూ చిత్తశుద్ధి లేదని, దానికి ఉదాహరణే కొండా సురేఖ ఉదంతమని విమర్శించారు. హామీల ఆర్భాటంతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ బీసీలను మోసం చేసిందని ధ్వజమెత్తారు. మేడారం జాతరకు సంబంధిం చిన పనుల టెండర్ విషయంలో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో పనులు జరుగుతూ ఉంటే కమీషన్లు తనకు రాలేదంటూ ఓ మంత్రి ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేయటం, ముఖ్య మంత్రి బీసీ మహిళ అని కూడా చూడకుండా ఆమెపై చర్యలకు ఉపక్రమించటం విడ్డూరంగా ఉందన్నారు. ఇంత జరుగుతున్నా బీసీలకు న్యాయం చేస్తామని చెప్పుకోవటం హాస్యాస్పందంగా ఉందని, రాష్ట్ర మంత్రి వర్గంలోని మంత్రులే ప్రభుత్వానికి వ్యతిరే కంగా మాట్లాడుతూ ప్రజల కోసం ఏమీ చేయట్లేదంటూ ప్రకటి స్తుంటే సమాధానం చెప్పుకోలేని పరిస్థితిలో ఉన్నారని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ప్రజలు వాస్తవాలను గ్రహించి, జరగబోయే ఎన్నికలలో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నల్లెల్ల కిషోర్, పి.బాలరాజ్ గౌడ్, ఎస్.ప్రకాష్, కిరణ్ పాల్గొన్నారు.

దోమలగూడలో వైభవంగా సదర్ సమ్మేళనం

సదర్ ఉత్సవాలలో పాల్గొన్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే.లక్ష్మణ్

ముషీరాబాద్, అక్టోబర్ 23, ప్రభాతవార్త: ముషీరాబాద్ నియోజకవర్గం, దోమలగూడలో మహంకాళి జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు సలంద్రి శ్రీనివాస్‌యాదవ్ ఆధ్వర్యంలో సదర్ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు, జాతీయ ఓబీసీ మోర్చా అధ్యక్షులు డాక్టర్ కే.లక్ష్మణ్, రాజ్యసభ సభ్యులు అనిల్‌కుమార్ యాదవ్ హాజరుకాగా, మహంకాళి జిల్లా బీజేపీ అధ్యక్షులు గుండగోని భరత్‌గౌడ్, కవాడిగూడ కార్పొరేటర్ రచనశ్రీ, గాంధీనగర్ కార్పొరేటర్ పావని వినయ్‌కుమార్, స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు, యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌కి పలు ఆహ్వానాలు

ఆహ్వానాలు అందుకుంటున్న శ్రీశైలంగౌడ్

పేట్ బషీరాబాద్, అక్టోబర్ 23, ప్రభాతవార్త

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్‌లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నివాసం వద్ద గురువారం నియోజకవర్గం ప్రజలు, పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యేను కలిసి ఆహ్వానాలను అందజేయడం జరిగింది. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ సానుకూలంగా స్పందించి ఆహ్వానాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బొడ్డు వెంకటేశ్వరరావు, దుర్గారావు, టిపిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి సొంటి రెడ్డి పున్నారెడ్డి, మాజీ కౌన్సిలర్ బొబ్బ రంగారావు, బొడ్డు రవి, లింగం యాదవ్, బాలరాజ్, మోతే శ్రీనివాస్ యాదవ్, కూన రాఘవేంద్ర గౌడ్, సునీల్ చౌదరి, నాయుడు, రంగా, ఎల్లేష్, మూర్తి, కోటేశ్వరరావు, సురేష్, ప్రసాద్, యాదవ రావు తదితరులు పాల్గొన్నారు.

తప్పుడు పత్రాలతో పొందిన రేషన్‌షాపును రద్దు చేయాలని వినతి

నార్సింగి, అక్టోబర్ 23 ప్రభాతవార్త : గండిపేట మండలం నార్సింగి గ్రామంలో స్థానికేతరుడు తప్పుడు పత్రాలు సమర్పించి పొందిన రేషన్ షాపును రద్దు చేయాలని కోరుతూ గురువారం రాజేంద్రనగర్ ఆర్డీఓకు వినతిపత్రంను అందజేశారు. నార్సింగికి చెందిన బాలమణి అనే మహిళ మాట్లాడుతూ రేషన్ డీలర్ శ్రావణ్ నాయక్ నా ఇంటి నెంబర్ 8-47లో ఉంటున్నట్లు తప్పుడు ధృవ పత్రాలు తీసుకొని, అధికారులను తప్పుదోవ పట్టించి రేషన్ షాపును పొందాడని పేర్కొన్నారు. గత 45.సంవత్సరాలుగా నేను ఈ ఇంట్లో ఉంటున్నానని, శ్రావణ్ నాయక్ ఎప్పుడు కూడా మా ఇంట్లో ఉండలేదని తెలిపింది. శ్రావణ్ నాయక్ కరీంనగర్ నివాసి అని, నా ఇంటి నెంబర్‌పై తప్పుడు ధృవపత్రాలు పొంది రేషన్‌షాపును పొందాడని, స్థానికేతరుడైన శ్రావణ్ నాయక్ పేరుపై ఉన్న రేషన్ షాపును వెంటనే రద్దు చేసి, స్థానికులకు కేటాయించాలని ఆర్డీఓకు ఇచ్చిన వినతిపత్రంలో కోరానని బాలమణి వివరించారు.

ప్రచారంలో పిజెఆర్ కుమార్తె

ప్రచారంలో పాల్గొన్న విజయారెడ్డి

జూబ్లీహిల్స్, అక్టోబరు 23, ప్రభాతవార్తః జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్‌యాదవ్ తరుపున పీజేఆర్ కుమార్తె, ఖైరతాబాద్ డివిజన్ కార్పొరేటర్, టీపీసీసీ కార్యదర్శి పి. విజయారెడ్డి గురువారం ప్రచారం నిర్వహించారు. ఎర్రగడ్డ డివిజన్‌లోని ప్రేమ్‌నగర్, ఆనంద్ నగర్, ఛత్రపతి శివాజీ నగర్, ఓల్డ్ సుల్తాన్ నగర్, బంజారా నగర్‌లో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. నవీన్ యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా ఆమె కోరారు. ఆమెతోపాటు కాంగ్రెస్ నేతలు శివకుమార్, రఘునాయక్, మనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

జూబ్లీహిల్స్‌లో గులాబీ జెండా ఎగురడం తథ్యం : సీతారాం ధూళిపాళ

నార్సింగి, అక్టోబర్ 23 ప్రభాతవార్త : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో గులాబీ జెండా ఎగురడం తథ్యమని మణికొండ మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ పేర్కొన్నారు. గురువారం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని షేక్‌పేట ప్రాంతంలో బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతా గోపినాథ్‌ను గెలిపించాలని కోరుతూ ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచుతూ ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా సీతారాం ధూళిపాళ, ఉపేంద్రనాథ్‌రెడ్డిలు మాట్లాడుతూ ...ఆచరణకు సాధ్యం కానీ హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, రెండేళ్లుగా అధికారంలో ఉంటున్నా ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా చతికిల పడిందన్నారు. హైడ్రా పేరుతో పేదల గూళ్లు కూలుస్తు పెద్దలకు కొమ్ము కాస్తున్నారని ఆరోపించారు. కేసీఆర్ పాలనలో హైదరాబాద్ అంటే ప్రపంచ స్థాయిలో ఓ బ్రాండ్‌గా ఉండేదని, ఇప్పుడా పేరంతా గంగలో కలిసిపోయిందన్నారు. అమెరికా, చైనా, సింగాపూర్ దేశాలకు చెందిన బడాబడా పారిశ్రామిక వేత్తలు హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టడం వలన వేగంగా అభివృద్ధి సాధ్యపడిందని, ఇప్పుడు హైడ్రాను తీసుకొచ్చి పెట్టుబడి దారులందరిని హడలెత్తించారన్నారు. రియల్

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బిఆర్ఎస్‌కు ఓటు వేయాలని కోరుతూ ప్రచారం నిర్వహిస్తున్న మణికొండ మున్సిపల్ నాయకులు.

వ్యాపారం కుదేలై వేలాది మంది రోడ్డుపాలయ్యారని తెలిపారు. ఏ రంగం చూసినా కాంగ్రెస్ పాలనలో పాతాళానికి పడిపోయిందని, ఇలాంటి సర్కారు కళ్లు తెరువాలంటే, ప్రజలకు మేలు చేయాలంటే జూబ్లీహిల్స్‌లో ఓడించి తీరాలని ఓటర్లను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు అండె లక్ష్మణ్ రావ్, షేక్ ఆరీఫ్, సుమ, దేవిప్రియా, ప్రభు, జోనయతి, విఠల్, శ్రీనివాస్, వెంకటేష్, తిరుపతి, పరమేశ్వర్, అశోక్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

27 నుంచి జిల్లా, రెవిన్యూ, మండల, గ్రామాల్లో రిలే నిరాహార దీక్షలు

సైఫాబాద్, అక్టోబరు 23 ప్రభాతవార్త: స్థానిక సంస్థల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్‌లు కోసం రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై వత్తిడీ చేసి పార్లమెంట్‌లో బిల్లు అమోదింప జేసి 9వ షెడ్యూల్డ్‌లో చేర్పించాలని తెలంగాణ బిసి సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. ఇందుకోసం ప్రభుత్వంపై వత్తిడి పెంచేందుకు ఈ నెల 27వ తేదీ నుంచి నవంబరు 5 వరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా, రెవిన్యూ, మండల, గ్రామ స్థాయిల్లో రిలే నిరాహారదీక్షలు కొనసాగిస్తామని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ హెచ్చరించారు. సంఘం ఆధ్వర్యంలో గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో 42 శాతం బిసి రిజర్వేషన్‌లపై విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎర్ర సత్యనారాయణ అధ్యక్షత వహించగా, రాష్ట్ర శాసన మండలిలో ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూధనాచారి, కాంగ్రెస్ సంవిధాన్ అధ్యక్షుడు డాక్టర్ వినయ్‌కుమార్, టిడిపి నాయకుడు పి.సాయిబాబు, దాస్‌రామ్‌నాయక్, మాస్ అధ్యక్షుడు కె.నర్సింగ్‌రావు మాట్లాడారు. రాష్ట్రంలో జనగణనలో కులగణన జరిగి ఏడాది గడిచినప్పటికి బిసిలకు రిజర్వేషన్‌లు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలం చెందిందని ఆరోపించారు. 42 శాతం రిజర్వేషన్‌లు సాధించేవరకు బిసిలందరిని ఒకేతాటిపైకి తీసుకువచ్చి

సమావేశంలో మాట్లాడుతున్న సిరికొండ మధుసూధనాచారి. చిత్రంలో ఎర్ర సత్యనారాయణ తదితరులు

ఐక్యంగా ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు. అధికార పార్టీ కుయుక్తులను తట్టుకోవడానికి ఇదే సరైన మార్గమని, ఇందుకోసం అన్ని జిల్లాల బాధ్యులను ప్రకటించి ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామన్నారు. అన్ని రాజకీయ పార్టీలను, అన్ని కుల సంఘాలను, బలహీనవర్గాల సంఘాలను చేర్చుకుంటామన్నారు. 42 శాతం రిజర్వేషన్‌లు కల్పించిన తరువాతే ప్రభుత్వం స్థానిక సంస్థలకు ఎన్నికలకు నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వివిధ సంఘాల నాయకులు శ్రీనివాస్ యాదవ్, కొసగి శ్రీనివాస్, వంశీకృష్ణ, శారదగౌడ్, మట్టా జయంతిగౌడ్, వివిధ జిల్లాల అధ్యక్షులు, కార్యదర్శులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పల్మనరీ హైపర్‌టెన్షన్ చికిత్సలో నిమ్స్ మరో మైలురాయి

జూబ్లీహిల్స్, అక్టోబరు 23, ప్రభాతవార్తః నిమ్స్‌లోని కార్డియాలజీ విభాగం అరుదైన వైద్య విజయం సాధించింది. చెన్నైకి చెందిన 30 ఏళ్ల పాథలజిస్ట్ మహిళపై దేశంలో అత్యాధునికమైన పల్మనరీ ఆర్టరీ డెనర్వేషన్(పీఏడీఎన్) పద్ధతిని ఉపయోగించారు. రోగి ఐజెన్‌మెంగర్ సిండ్రోమ్ ఇ-పీడీఏ, తీవ్రమైన సబ్‌సిస్టమిక్ పల్మనరీ హైపర్‌టెన్షన్‌తో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రికి వచ్చారు. కాగా నిమ్స్ కార్డియాలజీ విభాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్ ఎన్. రామకుమారి ఆధ్వర్యంలో, వైద్య బృందమైన డాక్టర్ నుషా దొడ్డి, డాక్టర్ ఉమాదేవి కరూరు, డాక్టర్ అజయ కశ్యప్, డాక్టర్ మౌనిక మెల్లంపుట్టి, డాక్టర్ పి. వినయ్‌కుమార్, డాక్టర్ కె. భరత్‌రెడ్డి, డాక్టర్ నరేష్ నాయుడు, డాక్టర్ పి. చంద్రకాంత్ బృందం ఆమెకు చికిత్సను అందించారు. చికిత్స అనంతరం రోగి పల్మనరీ ఆర్టరీ ప్రెషర్ 105ఎంఎంహెచ్‌జీ నుండి 88 ఎంఎంహెచ్‌జీకి తగ్గింది. ఈ విధానం గుండె మార్పిడికి ఒక 'బ్రిడ్జి టు ట్రాన్స్‌ప్లాంట్'గా ఉపయోగపడుతుందన్నారు. తద్వారా తీవ్రమైన పల్మనరీ హైటెన్షన్ ఉన్న రోగులకు కొత్త ఆశ కల్పిస్తుందన్నారు. పీఏడీఎన్ అనేది క్యాథెరటర్ ఆధారిత నూతన వైద్య పద్ధతని, సాధారణ

శస్త్రచికిత్స నిర్వహించిన నిమ్స్ కార్డియాలజీ వైద్య బృందం

ఔషధ చికిత్సలకు, తీవ్రమైన ప్లమనరీ హైపర్‌టెన్షన్ రోగులకు ఇది ఉపయోగపడుతుందని నిమ్స్ డైరక్టర్ ప్రొఫెసర్ నగరి బీరప్ప తెలిపారు. తెలుగు రాష్ట్రాలలో ఇది తొలి పీఏడీఎన్ శస్త్రచికిత్సని, దేశంలో ఆరో విజయవంతమైన కేసని అన్నారు. ఇది ఇవటర్వెన్షనల్ కార్డియాలజీ రంగంలో నిమ్స్ సాధించిన విశిష్ట ముందడుగని అన్నారు. ఈ సందర్భంగా శస్త్రచికిత్స నిర్వహించిన వైద్య బృందాన్ని ఆయన అభినందించారు. డాక్టర్ ఎన్. రామకుమారి మాట్లాడుతూ నిమ్స్ నూతన ఆవిష్కరణలు, పరిశోధనలకు కేంద్రమని అన్నారు.

అండర్ 19 పోటీల్లో ఆర్యన్ యాదవ్‌కు గోల్డ్ మెడల్

గోల్డ్ మెడల్ సాధించిన ఆర్యన్ యాదవ్‌ను పలువురు అభినందిస్తున్న దృశ్యం

ఛార్మినార్,అక్టోబరు 23 ప్రభాతవార్త : హైదరాబాద్ జిల్లా స్కూల్ ఫెడరేషన్ ఆఫ్ 69వ ఇంటర్ స్టేట్ ఛాంపియన్ షిప్ అండర్ 19 పోటీల్లో పాతబస్తీ గొల్లకిడికి జై భవానీ వ్యాయామ శాలకు చెందిన ఆర్యన్ యాదవ్ గోల్డ్ మెడల్ సాధించారు.కాగా 92 కేజీల పోటీలకు ఆర్యన్ యాదవ్ ఎంపికయ్యారు.ఈ సందర్భంగా గోల్డ్ మెడల్ సాధించిన గొల్లకిడికి జై భవానీ వ్యాయామశాలకు చెందిన ఆర్యన్ యాదవ్‌ను పలువురు అభినంధించారు.

భాగ్యలక్ష్మీ అమ్మ వారి ఖజానా పంపిణీ

చార్మినార్,అక్టోబరు 25 ప్రభాతవార్త : దీపావళీ సందర్భంగా చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ మందిరంలో భక్తులకు అమ్మ వారి ఖజానా పంపిణీ చేస్తున్నారు.అమ్మ వారి నాణేలు కోసం పెద్ద ఎత్తున భక్తులు తరలి వస్తున్నారు .కాగా గురువారం చార్మినార్ నుంచి గుల్జారాహౌస్ ఫౌంటెన్ వరకు భక్తులు అమ్మ వారి సందర్శన కోసం క్యూలో నిలబడి ఉన్నారు.ప్రతీ సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడ చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ మందిరంలో అత్యంత వైభవంగా దీపావళీ మహా మహోత్సవాలు జరిగాయి. చార్మినార్ పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు.

బిటి రోడ్డు పనులకు ఎమ్మెల్యే బిఎల్ఆర్ శంకుస్థాపన

నాచారం,అక్టోబర్ 23 ప్రభాతవార్త : మల్లాపూర్ డివిజన్ పరిధిలో రూ. 60 లక్షల రూపాయల వ్యయతో సూర్యనగర్ కాలనీ, బ్యాంక్ కాలనీ ప్రధాన రోడ్డు బీటీ రోడ్డు పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మ్మరెడ్డి స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి తో కలిసి గురువారం శంకుస్థాపన చేశారు.కార్యక్రమంలో జిఎచ్ఎంసి కాప్రా సర్కిల్ డీఈ రూపా, ఏఈ శ్రవంతి, వర్క్ ఇన్స్పెక్టర్ రామారావు, సూర్యనగర్ కాలనీ అధ్యక్షుడు కోతి యాదగిరి గౌడ్, బాంక్ కాలనీ అధ్యక్షుడు జెట్టంగి రవి యాదవ్, స్థానిక కాలనీ వాసులు పద్మరెడ్డి, అంజయ్య, ప్రభాకర్ రెడ్డి, నాగేశ్వర్ రావు, చిన్న, రవీందర్ రెడ్డి, పవన్ తదితరులతో పాటు స్థానిక నాయకులు బోదసు లక్ష్మీనారాయణ, చిగుళ్ల శ్రీనివాస్, తండా వాసుగౌడ్, తిగుళ్ల శ్రీనివాస్ గౌడ్, దయాకర్ రెడ్డి, అల్లాడి కృష్ణ యాదవ్, పీరు నాయక్, జబ్బార్, వెంకట చారి, తదితరులు పాల్గొన్నారు.

విశ్వశాంతికై ప్రపంచం భారత్‌వైపు చూస్తుంది

లక్ష్మణ్‌ని సత్కరిస్తున్న అధ్యాపకులు

సైఫాబాద్, అక్టోబరు 23 ప్రభాతవార్త: విద్యార్థులు ఉత్తమ లక్ష్యాలతో దేశం, సమాజం కోసం సేవ చేసే మహాభాగ్యంగా ప్రశాసనిక రంగంవైపు దృష్టి సారించాలని అఖిల భారత రాష్ట్రీయ శైక్షిక్ మహా సంఘ్ సంయోజకులు గుంతలక్ష్మణ్ చెప్పారు. నారాయణగూడలోని బాబూ జగ్జీవన్‌రామ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సివిల్స్ పరీక్షల సంసద్ధత విషయంలో జరిగిన అవగాహన సదస్సులో ఆయన ప్రసంగించారు. ఈ సదస్సుకు కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ డా.ఎం. విజయ్‌కుమార్ అధ్యక్షత వహించారు. లా ప్రొఫెసర్ గంగిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన విద్యా విధానం ద్వారా ఏక కాలంలో విద్యార్థులు రెండు-రెండు కోర్సులు చేయవచ్చునని, అకాడమిక్ చదువుతోపాటు నైపుణ్య వికాస కోర్సులు నేర్చుకోవ చ్చునని చెప్పారు. దీనికి తారక శ్రీనివాసరావు ధృవ సంస్థ చక్కటీ వేదికలా ఉందన్నారు. ఈ సదస్సులో కళాశాల వైస్-ప్రిన్సిపల్ డా.రాపోలు శ్రీనివాస్‌రావు, తెలుగు శాఖ అధ్యాపకురాలు డా.ఎన్. దీపిక డా.జె.గంగా ధర్, డా.ముత్తయ్య, చెన్నూరు అరుణ, స్వాతి, మొహమ్మద్ సైఫుద్దీన్ పాల్గొన్నారు.

బోగస్ రిజిస్ట్రేషన్ చేసిన వ్యక్తులకు రిమాండ్

నార్సింగి, అక్టోబర్ 23 ప్రభాతవార్త : చనిపోయిన వ్యక్తి బతికున్నట్లు తప్పుడు పత్రాలు సృష్టించి, ప్లాట్ రిజిస్ట్రేషన్ చేసిన వ్యక్తులను గురువారం నార్సింగి పోలీసులు రిమాండ్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం పుప్పాలగూడ గ్రామానికి చెందిన శ్రీకాంత్ అతని స్నేహితులతో కలిసి ధరణి ఇన్ఫ్రా పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడు. పుప్పాలగూడ గ్రామంలో ప్లాట్ నెంబర్ 790(200) గజాల స్థలంను రంగారెడ్డి జిల్లా బాలాపూర్ ప్రాంతానికి చెందిన ఏదులాపురం శంకర్‌రెడ్డి, కడపకు చెందిన జగదీష్‌రెడ్డి, పులివెందులకు చెందిన సామల కిరణ్ కుమార్‌లు రూ.1,21,30,000లు తీసుకొని శ్రీకాంత్‌కు రిజిస్ట్రేషన్ చేయించారు. శ్రీకాంత్‌కు అమ్మిన ప్లాటు ఓనర్ గతంలోనే చనిపోగా అది దిబిపెట్టి, అతడి పేరుపై మరో వ్యక్తి తప్పుడు ఆధార్‌కార్డు, పాన్‌కార్డులను తయారు చేసుకొని రిజిస్ట్రేషన్ కార్యాలయంకు వచ్చి రిజిస్ట్రేషన్ చేశారు. కొన్ని రోజుల తరువాత అసలు విషయం తెలుసుకొని శంకర్‌రెడ్డి, జగదీష్‌రెడ్డిలను నిలదీ యగా వారు తప్పించుకొని తిరుగసాగారు. తాను మోస పోయానని గ్రహించిన శ్రీకాంత్ నార్సింగి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు శంకర్‌రెడ్డి, జగదీష్‌రెడ్డి, కిరణ్ కుమార్‌లను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ సందర్భంగా నార్సింగి ఏసీపీ రమణా గౌడ్ మాట్లాడుతూ నార్సింగి ప్రాంతంలో ప్లాట్లు, ఇళ్లు కొనాలనుకునే ప్రజలు అన్ని రకాల విచారణలు చేసుకున్న తరువాతనే కొనాలని సూచించారు. మోసపూరిత, తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి ప్లాట్లు, ఇళ్లు అమ్మితే చట్ట పరిధిలో కఠినంగా శిక్షలు పడేలా కేసులు పెడ్తామని స్పష్టం చేశారు.

గాంధీనగర్ డివిజన్ పిఅండ్‌టి పార్క్ సుందరీకరణ

- కార్పొరేటర్ పావని వినయ్ కుమార్

చిక్కడపల్లి అక్టోబర్ 23 ప్రభాతవార్త: గాంధీనగర్ డివిజన్ పి అండ్ టి పార్క్ సుందరికరణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తున్నట్లు స్థానిక కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ వివరించారు. గురువారం గాంధీనగర్ డివిజన్ పి అండ్ టి పార్క్ సుందరికరణ పనులను స్థానిక కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు. సుందరికరణలో భాగంగా పి అండ్ టి (సురభి)పార్క్‌లో పనులను వేగవంతం చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్ , బిజెపి డివిజన్ అధ్యక్షుడు వి.నవీన్ కుమార్, నేతలు సాయి కుమార్,జ్ఞానేశ్వర్,అరియు స్థానికులు శ్రీనివాస్,రాజశ్రీ, సువర్ణ,రాజేశ్వర్ రావు,అఖిల్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు. ఇంజనీరింగ్ విభాగం చేపట్టిన పనుల్లో కాంపౌండ్ వాల్ రిపేర్లు,ఫెన్సింగ్,పెయింటింగ్, పార్క్ చుట్టూ మేష్ ఏర్పాటు వాకింగ్ కొరకు పాత్ వే పనులు పూర్తి చేయించడం జరిగిందన్నారు. త్వరలో, ఆహ్లాదకరమైన చక్కటి మొక్కలను ఏర్పాటు చేసి స్థానిక కాలనీ వాసులకు ఉపయోగకరంగా అందుబాటులోకి చేస్తామని అన్నారు. వాటితో పాటు తమకు అందిన ఫిర్యాదు మేరకు పార్కు ప్రాంగణంలో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలు సాగిస్తే వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని, సంబంధిత పోలీసు శాఖను కోరడం జరిగిందని, ప్రతిరోజూ సాయంత్రం 7:30 గంటలకు పార్కు ముసివేయబడుతుందని,ఆతరువాత పార్క్ ప్రాంగణంలో ఏవైనా చట్టవ్యతిరేక కార్యక్రమాలు జరిగితే వెంటనే స్థానికులు డయల్ 100 కు కాల్ చేసి సమాచారం అందించేయాలని కార్పొరేటర్ కాలనీ వాసులకు సూచించారు. గత కొన్ని ఏళ్లుగా నిరుపయోగంగా పడి వున్న పార్కును,ఎ నాయకులు, అధికారులు పట్టించుకోలేదని, కార్పొరేటర్ పావని వినయ్ ప్రత్యేక దృష్టి వహించి చేపట్టిన చర్యలతో కాలనీకి ఒక పార్కు అందుబాటులోకి రావడం పట్ల స్థానికులు, కాలనీ వాసులు కార్పొరేటర్ గారికి కృతజ్ఞతలు తెలియచేసారు.

గాంధీనగర్ డివిజన్ పిఅండ్‌టి పార్క్ సుందరికరణ పనులను వర్యవేక్షిస్తున్న స్థానిక కార్పొరేటర్ పావని వినయ్

తమిళనాడు తరహాలో బిసి ఉద్యమం బలోపేతం : తీగల ప్రదీప్ గౌడ్

హైదరాబాద్,అక్టోబర్ 23, ప్రభాతవార్త: బిసిలకు కేవలం స్థానికసంస్థలలల్లో 42 రిజర్వేషన్ కాకుండా అన్ని రంగాల్లో 50శాతానికి పైగా వాటా దక్కాలని అందుకు తమిళనాడు తరహా బిసి ఉద్యమాన్ని నిర్మించి బిసి ముఖ్యమంత్రి అయ్యే వరకు పోరాడుతామని మహాజన సేన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు తీగల ప్రదీప్ గౌడ్ అన్నారు.ఈ మేరకు గురువారం సోమాజిగూడా ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ...అన్ని రంగాలో బిసిలకు 50 రిజర్వేషన్ల సాధనే లక్ష్యం తమ పార్టీ పోరాటం చేస్తుందన్నారు.ఇంద్రసహాని కేసు లో 50 రిజర్వేషన్ల పరిమితి అనేది ఒక కుట్ర అని కోర్టు కేవలం సూచన మాత్రమే చేసిందని గుర్తు చేశారు.ఇ తెలంగాణా హైకోర్టు లో తెలంగాణ ప్రభుత్వం విఫలమైందని కావాలనే స్టే వచ్చే విదంగా కుట్రలు చేశారన్నారు. ఎస్సీ వర్గీకరణ కు 7 గురు జడ్జి ల ధర్మాసం వేసి 2004 తీర్పును రివ్యూ చేసి మాదిగలకు న్యాయం చేసినట్టు 11 మంది జడ్జి ల ధర్మాసం వేసి 50 రిజర్వేషన్ల పరిమితి పైనా సుప్రీంకోర్టు లో రివ్యూ జరగాలన్నారు.ఇదేశం లోఏది చేయాలన్న కేంద్రం చేతిలోనే ఉందని.దీనిపై రాష్ట్ర బీజేపీ నాయకులకు , బీసీ ఎంపీ లకు నోరెత్తే ధైర్యం లేకే ఈ పరిస్థితి నెలకొందన్నారు. రాష్ట్రంలో సామాజిక పరిస్థితి లను వివరించే ప్రయత్నం కూడా చేయలేని దద్దమ్మలుగా మిగిలిపోతారని విమర్శించారు. అఖిల పక్షాన్ని ఢిల్లీ కి తీసుకెళ్లి బీసీ ల ఆకాంక్షను చాటే ప్రయత్నం బీసీ ఎంపీలు , కేంద్ర మంత్రులు చేయరా ? అని ప్రశ్నించారు. ఇదే అంశంలో తమిళనాడు ప్రభుత్వానికి సాధ్యమయ్యి మనకెందుకు కావడం లేదు అని పరిశీలిస్తే నాయకత్వ చిత్త శుద్ధి లోపం తప్ప మరేం కనిపించడం లేదన్నారు. ఈ సమావేశంలో మహాజన సేన జాతీయ కో ఆర్డినేటర్ షణ్ముఖ రావు, మహిళా కన్వీనర్ మంగమ్మ , యువ సేన నాయకులు సాదిరం ప్రశాంత్, అరుణ్ , అనిల్ , శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న ప్రదీప్‌గౌడ్ తదితరులు

కన్నడ నాట్యరంగ ఆధ్వర్యంలో "కస్తూరి కూచిపూడి" నృత్య

చిక్కడపల్లి అక్టోబర్ 23 ప్రభాతవార్త: ప్రముఖ సాంస్కృతిక సంస్థ కన్నడ నాట్యరంగ ఆధ్వర్యంలో "కస్తూరి కూచిపూడి" పేరిట ఒక ప్రత్యేక నృత్య కార్యక్రమాన్ని 26 వ తేదీన ఆదివారం సాయంత్రం బాగ్‌లింగంపల్లి సుందరయ్య సుందరయ

టిపిటి ఛార్జీల విడుదలపై సిఎస్‌తో ఎమ్మెల్యే శ్రీగణేష్ బేటీ

ఛీఫ్ సెక్రటరీతో బేటీ అయినా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్

కంటోన్మెంట్,అక్టోబర్ 23 ప్రభాతవార్త: కేంద్ర ప్రభత్వ ఆధీనంలో ఉన్న సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డుకు రావాల్సిన టీపిటీ ఛార్జీలను విడుదల చేయాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ గురువారం తెలంగాణ రాష్ట్ర ఛీఫ్ సెక్రటరీ రామకృష్ణ రావ్‌ను కలిసి టీపిటీ ఛార్జీల విడుదల అంశంపై వివరించారు. అదే విధంగా రక్షణ శాఖకు సంబంధించిన స్థలాలు, భూ బదలాయింపు అంశాలపై చర్చించారు. వీలైనంత త్వరలో టీపిటీ ఛార్జీలను విడుదల చేస్తామని, భూ బదలాయింపు స్థలాలపై త్వరలో నిర్ణయం తీసుకుంటామని సిఎం రేవంత్‌రెడ్డి ముఖ్య కార్యదర్శి రామక్రృష్ణ రావ్‌లు హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి : తలసాని

ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను కలిసిన హమాలీ బస్తీ పెద్దలు

అడ్డగుట్ట,అక్టోబర్ 23 ప్రభాతవార్త: హమాలీ బస్తీ వాసులకు ఎల్లప్పుడు అండగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. పద్మారావు నగర్‌లోని హమాలీ బస్తీలో ఈ నెల 26న నిర్వహించే బొడ్రాయి ప్రతిష్టాపన వార్షికోత్సవ వేడుకలకు హాజరు కావాలని కోరుతూ గురువారం మారేడ్‌పల్లిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో హమాలీ బస్తీ వాసులు తలసానికి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో బస్తీ నాయకులు సుభాష్, సత్యనారాయణ, అంజయ్య, యాదగిరి, రవి, వెంకటేశ్, బస్వరాజ్, అరుణ, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

సిసి రోడ్డు పనులు ప్రారంభం

అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న కొలను శ్రీనివాస్ రెడ్డి, కొలను రాజశేఖర్ రెడ్డి

నిజాంపేట్, అక్టోబర్ 23, ప్రభాతవార్త

రాజీవ్ గృహకల్ప సాయిబాబా ఆలయం నందు వైఎస్ఆర్ విగ్రహం నందు కుత్బుల్లాపూర్ ఇంచార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్.ఎం.సి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొలన్ రాజశేఖర్ రెడ్డి, కొలన్ జీవన్ రెడ్డిలు కలిసి సిసి రోడ్లకు శంకుస్థాపన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శేషు పంతులు, పంగా శ్రీనివాసరావు, రామచందర్ నాయక్, ఏనుగుల మధుసూదన్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రమణ బాబు, లక్ష్మణ్, బాలకృష్ణ, కృష్ణమూర్తి, రవి నాయక్, వినోద్ నాయక్, చిరంజీవి, రామానాయుడు, ప్రసాద్, మధు, చందు, ప్రకాష్, సత్యవతి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజల మనోభావాలను మానవహక్కుల సంఘం గుర్తించాలి

తెలంగాణ అడ్వకేట్ జెఎసి కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి

ముషీరాబాద్, అక్టోబర్ 23, ప్రభాతవార్త: ప్రజల మనోభావాలను మానవహక్కుల సంఘం గుర్తించి, స్పందించాలని తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి సూచించారు. గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ ఉత్తర్ ప్రదేశ్‌లో గూండాలు, సంఘ విద్రోహులపై ఎన్‌కౌంటర్ చేయటాన్ని అక్కడ పౌరులు అభినందిస్తున్నారని గుర్తు చేశారు. మన తెలంగాణ రాష్ట్రంలో తీవ్రమైన నేరాలకు పాల్పడిన నేరస్థులను అరెస్ట్ చేసి, తరలించే క్రమంలో పోలీసులు అనుకోని పరిస్థితులలో ఎన్‌కౌంటర్‌కు పాల్పడవలసి వస్తుందని, అటువంటి ఘటనలను జరిగినప్పుడు ఇక్కడ ప్రజలు సైతం పోలీసులను అభినందిస్తున్నారని, కానీ ప్రజల మనోభావాలను పట్టించుకోకుండా, పరిస్థితులను అర్థం చేసుకోకుండా, మానవ హక్కుల సంఘం పోలీసులకు వ్యతిరేకంగా స్పందించటం సరికాదని అన్నారు. ఇటీవల కానిస్టేబుల్‌ను కత్తితో పొడిచి చంపిన ఘటనలో ప్రభుత్వం స్పందించి, కానిస్టేబుల్ కుటుంబానికి అండగా నిలబడటం అభినందనీయమని, ప్రభుత్వంను, పోలీసులను ప్రజలు అభినందిస్తున్నారని స్పష్టం చేశారు. దీనిపై మానవ హక్కుల సంఘం స్పందించిన తీరుపై సర్వత్రా విమర్శలు వస్తున్నాయని అన్నారు.

కబ్జాకు గురైన పార్కు స్థలాలను విడిపించాలి : శివ చౌదరి

మూసాపేట్, అక్టోబర్ 23, ప్రభాతవార్త

గోపాల్ నగర్ కాలనీలో గత ప్రభుత్వ హయాంలో కబ్జాకు గురైన పార్కు స్థలాలను విడిపించాల్సిందిగా డిమాండ్ చేస్తూ, అసోసియేషన్ సభ్యులుగా ఎమ్మెల్యేను కలిసిన కాలనీవాసులు ఒక లేఖ ఇచ్చి ఉంటే బాగుండేదని కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గాదె శివ చౌదరి అభిప్రాయపడ్డారు. గురువారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే, కార్పొరేటర్లు ప్రజలకు, అసోసియేషన్ సభ్యులకు ఇచ్చిన వాగ్దానాలను వారికి గుర్తు చేయాల్సిందిగా అసోసియేషన్ సభ్యులకు సూచించారు. ప్రజా సమస్యలను పట్టించుకోకుండా, కేవలం అసోసియేషన్ సభ్యులమని చెప్పుకోవటం వలన ఉపయోగమేముందని ఆయన ప్రశ్నించారు. గోపాల్ నగర్‌లో కనీసం ఒక గుడి, బడి, ఆట స్థలము, పార్కు కూడా లేని విషయం ఎమ్మెల్యేకు, కార్పొరేటర్‌కు తెలియదా, ఉన్న సమస్యలను పరిష్కరించమని ఒత్తిడి చేయాల్సింది పోయి, మళ్ళీ ఇప్పుడు కొత్త సమస్యలు సృష్టించడం వలన ప్రయోజనం లేదన్నారు. కబ్జా అయిన పార్కు స్థలాలను విడిపించి ప్రజలకు అందించడం ద్వారా హామీ నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. బి.ఆర్.ఆర్ నాయకులు, అసోసియేషన్ సభ్యులు హామీ విషయాలను గాలికి వదిలేసి, ఆ అంశాన్ని పక్కదారి పట్టించారని విమర్శించారు. తప్పుడు వాగ్దానాలపై తాము పోరాటం చేస్తామని, కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ ఎప్పుడూ ప్రజల పక్షాన నిలబడుతుందని గాదె శివ చౌదరి ఉద్ఘాటించారు.

బోయిన్‌పల్లి ఆలయాల్లో పూజలు చేస్తున్న జంపన ప్రతాప్ తదితరులు

రూ.303 కోట్ల నిధులపై బిజెపి,కాంగ్రెస్‌లు సంబరాలు చేసుకోవడం సరైంది కాదు : టీఎన్ శ్రీను

కంటోన్మెంట్,అక్టోబర్ 23 ప్రభాతవార్త: సికింద్రాబాద్ ప్యాట్నీ, జెబిఎస్ మీదుగా శామీర్‌పేట్, ప్యారడైజ్, బోయిన్‌పల్లి మీదుగా మేడ్చెల్‌కు చేపట్టనున్న ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంలో రక్షణ శాఖ,కంటోన్మెంట్ బోర్డుకు సంబంధించిన 24 ఎకరాల స్థలం కోల్పోవడంతో వాటిపై వచ్చిన 303 కోట్ల రూపాయలు రావడంతో తాము తెచ్చామంటే తాము తెచ్చామని అటు కాంగ్రెస్ ఎమ్మెల్యే శ్రీగణేష్, ఎంపీ ఈటెల రాజేందర్‌లు గొప్పలు చెబుకుంటూ పాలాభిషేకం చేసుకోవడం సమంజసం కాదని బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్ తెలిపారు. గురువారం 5వ వార్డు విక్రమ్‌పురిలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో టీ.ఎన్.మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో రెండు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణాలకు రూప కల్పన చేసి అనుమతులు తెచ్చింది బిఆర్ఎస్ ప్రభుత్వ మన్నారు. బిఆర్ఎస్ హయాంలోనే కంటోన్మెంట్‌లో నియోజకవర్గంలో రూ. 150 కోట్లతో డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మించిన ఘనత మాజీ ఎమ్మెల్యే దివంగత సాయన్నకే దక్కిందన్నారు. రూ. 303 కోట్ల నిధులపై

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్ తదితరులు

ప్రచారం చేసుకోకుండా కంటోన్మెంట్‌కు ప్రత్యేక నిధులు తీసుకు రావాలని ఆయన డిమాండ్ చేశారు. అల్వాల్, బొల్లారంలో నిర్మిస్తున్న టిమ్స్ ఆసుపత్రి నిర్మిణం పనులు కూడా తమ ప్రభుత్వ హయాంలోనే ప్రారంభమైయ్యాయన్నారు. 2 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. ఈ కార్యక్రమంలో 5వ వార్డు బిఆర్ఎస్ అధ్యక్షుడు పి.కిరణ్ కుమార్, బిఆర్ఎస్ నాయకులు దేవుపల్లి శ్రీను, కుమార్ ముదిరాజ్ పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజారాజ్యం పార్టీలో యువతకు ప్రాధాన్యం : రవికుమార్

హైదరాబాద్ అక్టోబర్ 23 ప్రభాతవార్త: తెలంగాణ ప్రజారాజ్యం పార్టీలో యువతకు ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జిలుకర రవికుమార్ అన్నారు. గురువారం పట్టణంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ జిల్లాలో తెలంగాణ ప్రజారాజ్యం పార్టీలో చేరడానికి చాలా మంది ఆసక్తి చూపెడుతున్నారు అన్నారు. రాజకీయ నాయకులుగా మంచి నాయకత్వం గల నాయకులను తయారు చేయడం జరుగుతుంది అన్నారు. అత్యధికంగా యువత కలిగిన మన రాష్ట్రములో చాలామంది యువకులు విద్యకు తగిన ఉద్యోగం లేకుండా సరైన ఉపాధి లేకుండా నష్టపోతున్నారు. ఇలా జరగకుండా ఉండాలి అంటే యువత రాజకీయరంగ ప్రవేశం చేయాలి. తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ పక్క లోకల్ అన్నారు. లోకల్ యువతకు చైతన్యవంతం చేయడమే తమ లక్ష్యం అన్నారు. యువత తలుచుకుంటే ఏదైనా చేయవచ్చు . కాబట్టి ఇప్పుడు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకు అవకాశం ఇవ్వాలి . కాబట్టి ఈ యొక్క మార్పు

ప్రసంగిస్తున్న తెలంగాణ ప్రజారాజ్యం పారీ రాష్ట్ర అధ్యక్షుడు జిలుకర రవికుమార్

పల్లెల్లో నుంచి పట్టణం వరకు చేరాలి గల్లి నుండి ఢిల్లీ వరకు చేరాలి అన్నారు.రాష్ట్ర నాయకులు రిటైర్డ్ ఐఐఎస్ కూనప రెడ్డి హరిప్రసాద్ ఆఫీసర్ ప్రముఖ డాక్టర్ సింగం శ్రీనివాసరావు రాష్ట్ర ఉపాధ్యక్షులు దాసరి శ్యామ్ రావ్ రాష్ట్ర మహిళా నాయకులు విజయ రెడ్డి, ఉదయకుమారి మైనార్టీ సెల్ నాయకుడు ప్రొఫెసర్ జలాలొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లిలో కాంగ్రెస్ నేతల అరెస్టు...

కాంగ్రెస్ పార్టీ నాయకుల ముందస్తు అరెస్టు

కెపిహెచ్‌బి కాలనీ, అక్టోబర్ 23 ప్రభాతవార్త : బీసీ సంఘాలు రాజ్ భవన్ ముట్టడి కార్యక్రమం సందర్భంగా కూకట్‌ప్లలి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులను ముందస్తుగా కూకట్‌పల్లి పోలీసులు అరెస్టు చేశారు. గురువారం ఉదయం కూకట్‌పల్లి ప్రాంతానికి చెందిన బిసి నాయకులు తూము వేణు, భాషెట్టి నర్సింగ్ రావు, తూమ్ సంతోష్ కుమార్, నరసింహ యాదవ్, సుధాకర్ యాదవ్, గణేష్‌లను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం కూకట్‌పల్లి సిఐ, మూసాపేట్ ఎస్సై అరెస్ట్ అయినా నాయకులను సొంత పూచిపై విడుదల చేశారు.

సిఎం సహాయనిధితో పేదలకు చేయూత

లబ్ధిదారులకు చెక్కును అందజేస్తున్న గాంధీ

కెపిహెచ్‌బి కాలనీ, అక్టోబర్ 23 ప్రభాతవార్త : ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా నిరుపేదలకు చేత లభిస్తోందని పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ పేర్కొన్నారు. కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని దీనబంధు కాలనీకి చెందిన పీల్చల్ యూసఫ్‌కి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకొనగా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రెండు లక్షల యాభై వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబందించిన మంజూరి పత్రాన్ని బాధిత కుటుంబానికి అరికెపూడి గాంధీ అందజేశారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అని, ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని అన్నారు. అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు, అభాగ్యులకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని తెలియచేశారు. ఈ సందర్భంగా వైద్య చికిత్సకి సహకారం అందించిన ఆరెకపూడి గాంధీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నామని బాధిత కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎండి ఇబ్రహీం, బ్రిక్ శ్రీనివాస్, సాంబయ్య, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

షిరిడి సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

సాయిబాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

కూకట్‌పల్లి, అక్టోబర్ 23 ప్రభాతవార్త : ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ ఎన్టీఆర్ నగర్‌లో స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ నిర్మించిన శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ హారతి పూజా, అన్న ప్రసాద వితరణ, కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నసమరాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, సాయిబాబా భక్తులు, స్థానిక వాసులు తదితరులు పాల్గొన్నారు.

సిఎంకి ఆహ్వాన పత్రిక అందించిన మాజీ కార్పొరేటర్

సీఎంకు ఆహ్వానపత్రికను అందిస్తున్న మామిడి నర్సింగ్‌రావు, చిత్రంలో ఆయన కుమారుడు అరవింద్

జూబ్లీహిల్స్, అక్టోబరు 23, ప్రభాతవార్తః తమ కుమారుడి వివాహానికి హాజరుకావాలంటూ జూబ్లీహిల్స్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మామిడి లక్ష్మీభాయి, కాంగ్రెస్ నేత మామిడి నర్సింగ్‌రావు గురువారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఆహ్వానపత్రికను అందించారు. జూబ్లీహిల్స్‌లోని నివాసంలో సీఎంను తమ కుమారుడు అరవింద్‌తో వెళ్లి కలిశారు. ఈ నెల 26న నాగోల్‌లోని శుభం కన్వెన్షన్ హాల్‌లో వివాహం జరుగుతున్నట్లు సీఎం దృష్టికి తీసుకొచ్చారు. వీలు చూసుకొని వస్తానని సీఎం వారికి హామినిచ్చారు.

డిసెంబర్ 8 నుంచి 22వరకు టిటిఏ సేవా డేస్

సేవలు అందించిన సభ్యులకు సన్మానం

గన్‌ఫౌండ్రి,అక్టోబర్ 23ప్రభాతవార్త: సేవా దృక్పథంతో తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ పదవ టి.టి.ఏ వార్షికోత్సవ వేడుకలను డిసెంబర్ 8 నుంచి డిసెంబర్ 22 వరకు తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా నిర్వస్తామని తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ త్రైమాసిక బోర్డ్ ఆఫ్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ పైళ్ల మల్లారెడ్డి తెలిపారు.అమెరికాలోని నార్త్ కరొలిన రాష్ట్రం చార్లెట్లుజ రిగిన సమావేశంలో సలహాదారుల కమిటి చైర్మన్ డాక్టర్ విజయ్‌పాల్‌రెడ్డి,కో చైర్మన్ డాక్టర్ మోహన్‌రెడ్డి,సభ్యులు భరత్‌రెడ్డి,శ్రీను అనూగు,అధ్యక్షులు నవీన్‌రెడ్డిపెద్ది,పోస్ట్ అధ్యక్షులు వంశీరెడ్డిలు నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు.2026కి ప్రవీణ్ చింతను కన్వీనర్‌గా ఎన్నుకున్నారు.ఈ ప్రతిష్టాత్మక కన్వెక్షన్ 2026లో జూలై 17నుండి 19వరకు జరుపాలని నిర్ణయించినట్లు తెలిపారు.సేవాడేస్ పేరిట సేవా దృక్పథం సాంస్కృతిక ఐక్యత,సమాజ అనుబంధానికి నిదర్శనంగా నిలుస్తాయన్నారు.అత్యుత్తమంగా సేవలు అందించిన రీజినల్ ఉపాధ్యక్షులు దిలీప్ ప్రదీప్ రాజురెడ్డిలను బోర్డు ఘనంగాసన్మానించారు. ఈకార్యక్రమంలో అధ్యక్షులు నవీన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రంగారెడ్డి జిల్లా ఆఫీసులో ఫార్మాసి ఆఫీసర్స్ సంబురాలు

కార్యక్రమంలో పాల్గొన్న డి.ఎం.హెచ్.ఓ డాక్టర్ లతితా దేవి

అప్జల్‌గంజ్,అక్టోబర్ 23ప్రభాతవార్త: రంగారెడ్డి జిల్లా వైద్య,ఆర్యోగశాఖ అధికారి కార్యాలయంలో ఫార్మాసి ఆఫీసర్స్ సంబురాలు ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు సురేష్‌గౌడ్ అధ్యక్షతనసంబురాలు జరిగాయి.ప్రభుత్వం జి.ఓ.ఎం.ఎస్ నెంబర్ 25 రోజున ఫార్మాసి ఆఫీసర్స్‌గా గుర్తిస్తూప్రభుత్వం జిఓ ఇచ్చిన సందర్భంగా రంగారెడ్డి జిల్లాలో ఫార్మాసి ఆఫీసర్ సంబురాలు జరుపుకోవడంచాలా సంతోషంగా ఉందన్నారు.జిల్లా వైద్యాశాఖ అధికారి డాక్టర్ లలితాదేవి ముఖ్యఅతిధిగా హాజరైకేక్ కట్ చేశారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జాలిగామ అశోక్ మాట్లాడుతూ ఫార్మాసి ఆఫీసర్ జివో రావడం హర్షించదగ్గ విషయమన్నారు. ఫార్మాసిస్టులు వారికి న్యాయంగా రావాల్సిన అన్ని రకాల సేవలు వస్తాయన్నారు.ఈకార్యక్రమంలో ఫార్మాసి ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు.

ప్రసన్న వెంకన్నస్వామి ఆలయంలో జీర్ణోద్ధరణ మహా సంప్రోక్షణ

సికింద్రాబాద్, అక్టోబర్ 23 ప్రభాతవార్తః నేటి నుంచి ప్రసన్న వెంకన్నస్వామి ఆలయంలో జీర్ణోద్ధరణ మహా సంప్రోక్షణ సికింద్రాబాద్ శ్రీనివాసనగర్ శ్రీగిరి పద్మావతి, గోదా సమేత ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో నేటి నుంచి జీర్ణోద్ధరణ పూర్వక మహాసంప్రోక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఈఓ రాజేష్‌కుమార్, ఆలయ కమిటీ అధ్యక్ష ఉపాధ్యక్షులు బసవ రాజు శ్రీనివాస్, తమ్మన వేణుగోపాలరావులు తెలిపారు. ఈమేరకు గురువారం ఆలయ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో జీర్ణోద్ధరణ పూర్వక మహాసంప్రోక్షణ మహా కుంభాభిషేక ఆహ్వానపత్రికను ఆవిష్కరించారు. దేవాలయ పునర్నిర్మాణ పనులు పూర్తయిన తర్వాత శాస్త్రప్రకారం మహా సంప్రోక్షణ అష్టబంధన మహా కుంభాభిషేకం నిర్వహిస్తున్నట్లు వివరించారు. పద్మావతి, గోదా సమేత ప్రసన్న వెంకన్నస్వామి, సీతారామచంద్రస్వామి, సుదర్శన నారసింహాస్వామి, ప్రసన్న ఆంజనేయస్వామి, దక్షిణామూర్తి, నవగ్రహ మండపం, వాయు శివలింగ ఆలయాలను పునర్నిర్మాణ చేసినట్లు తెలిపారు. భద్రాచలం ఆలయ నమూనాలో వైకుంఠరాముడు ఇక్కడ దర్శనమిస్తాడని, శ్రీకాళహస్తి, తమిళనాడు తిరువత్తియార్‌లో మాత్రమే దక్షిణామూర్తికి ప్రత్యేక ఆలయం ఉందని, తెలంగాణలో ఇదే మొదటి ప్రత్యేక ఉపాలయమని, ఇక్కడ దక్షిణామూర్తితో

జీర్ణోద్ధరణ పూర్వక మహాసంప్రోక్షణ మహాకుంభాభిషేక ఆహ్వానపత్రికను ఆవిష్కరిస్తున్న ఆలయ నిర్వాహకులు

పాటు గణపతి, శివలింగ, స్కంధమాత, నందీశ్వర, నవగ్రహదేవతలు దర్శనమిస్తారని వివరించారు. నేటి నుంచి ఈనెల 30వ తేది వరకు పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించి 31వ తేదిన కంచి కామకోటి శంకరాచార్య శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి, పుష్పగిరి మహాసంస్థాన పీఠాధీశ్వరులు అభినవోద్దండ విద్యాశంకర భారతి, శ్రీమద ష్టాక్షరీ పీఠాధీశ్వరులు త్రిదిండి అష్టాక్షరీసంపత్‌కుమార రామానుజ జీయరు స్వామిలు ప్రత్యేక అతిథులుగా హాజరై జీర్ణోద్ధరణ పూర్వక మహాసంప్రోక్షణ మహాకుంభాభిషేకం నిర్వహించి, ఆలయ సముదాయాన్ని ప్రారంభిస్తారని, అదే రోజు మధ్యాహ్నం నుంచి స్వామివారి దర్శనభాగ్యం భక్తులకు అందుబాటులోకి వస్తుందన్నారు. ఆధ్యాత్మికవేత్తలు, ప్రజలు, భక్తులు పెద్దసంఖ్యలో హాజరై ఆధ్యాత్మిక కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

వ్యభిచార కేంద్రం నిర్వహిస్తున్న హోటల్‌పై దాడి

- పట్టుబడ్డ ఉజ్బెకిస్తాన్ మహిళతోపాటు మరో ఇద్దరు యువతులు

జూబ్లీహిల్స్, అక్టోబరు 23, ప్రభాతవార్తః బంజారాహిల్స్‌లో వ్యభిచారం నిర్వహిస్తున్న ఓ హోటల్‌పై పశ్చిమ మండల టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేశారు. ఒక ఉజ్బెకిస్తాన్ మహిళతోపాటు మరో ఇద్దరు యువ తులను, కర్నూలు జిల్లా ప్రాంతానికి చెందిన ఏడుగురు విటులను, నిర్వాహకుడిని అదుపులోకి తీసుకొన్నారు. అదుపులోకి తీసుకొన్న వారందరిని బంజారాహిల్స్ పోలీసులకు అప్పగించారు. బంజారాహిల్స్ పోలీసుల కథనం ప్రకారం.. బంజారాహిల్స్ రోడ్ నంబరు 12లోని ఆర్-ఇన్ హోటల్‌లో వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు టాస్క్‌ఫోర్స్ పోలీసులకు సమాచారం అందింది. దీంతో పోలీసులు హోటల్‌లోని రూం నంబరు 111, 112లపై దాడి చేశారు. ఇందులో భాగంగా కర్నూలు జిల్లాకు చెందిన ఏడుగురు విటులు పట్టుబడ్డారు. వీరితోపాటు ఉజ్బెకిస్తాన్‌కు చెందిన ఒక మహిళ(42), 22, 24 ఏళ్ల వయసున్న మరో ఇద్దరు యువతులనువ్యభిచార కేంద్రంలో గుర్తించి వారిని అదుపలోకి తీసుకొన్నారు. దీనిని నిర్వహిస్తున్న మహమ్మద్ షరీఫ్

పట్టుబడిన విటులు, యువతులు.

ను అరెస్ట్ చేశారు. షరీఫ్ గతంలో స్టైల్ మేకర్ సెలూన్ నిర్వహించేవాడని, ఆ సమయంలో నిరుద్యోగ మహిళలను ఎక్కువ డబ్బులు, కమిషన్ ఇస్తానని నమ్మించి వ్యభిచార వృత్తిలోకి దించేవాడని పోలీసులు విచారణలో గుర్తించారు. వారి వద్ద నుంచి రూ. 5950 నగదు, 13 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. అదనపు డీసీపీ ఇక్బాల్ సిద్దిఖీ ఆధ్వర్యంలో ఇన్‌స్పెక్టర్ యాదేందర్, ఎస్సై రవిరాజ్ ఈ దాడి నిర్వహించారు. పట్టుబడిన మహిళను, యువతులను పునరావాస కేంద్రానికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

పాతబస్తీలో భారీ గంజాయి పట్టుకున్న పోలీసులు

-ఒరిస్సా నుంచి ఏపి,తెలంగాణ మీదుగా నాసిక్‌కు గంజాయి సరఫరా -ముగ్గురు వ్యక్తులు అరెస్ట్

చార్మినార్,అక్టోబరు 23 ప్రభాతవార్త : ఒరిస్సా నుంచి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మీదుగా మహారాష్ట్రలోని నాసిక్‌కు అక్రంగా గంజాయి సరఫరా చేసున్న ముగ్గురు వ్యక్తులను టాస్క్ ఫోర్సు,సౌత్ ఈస్ట్ జోన్ టీమ్,బండ్లగూడ పోలీసులు కలిసి పట్టుకున్నారు.వారి వద్ద నుంచి 908 కేజీల గంజాయితో పాటు ఇరవై ఐదు వేల నగదు, డిజిఎం వాహనం,నాలుగు సెల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ కేసుకు సంబంధించినవివరాలను గురువారం ఏర్పాటు చేసి విలేకర్ల సమాశేంలో సౌత్ ఈస్ట్ జోన్ డిసిపి ఎస్.సాయి చైతన్య విలేకర్లసమావేశంలో వెల్లడించారు.హైదరాబాద్‌కు చెందిన రెహ్మాన్ అనే వ్యక్తి సునాయాసంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో గంజాయి సరఫరా చేయాలని నిశ్చయించుకున్నాడు.ఈ నేపథ్యంలో రెహ్మాన్ ఒరిస్సా లోనిజిత్తు,ఎపిలోని సురేష్‌తో కలిశాడు.ఒరిస్సా నుంచి మహారాష్ట్రలోని నాసిక్ ప్రాంతానికి చెందిన మహేష్‌కు గంజాయిని సరఫరా చేయాలని పథకం వేశారు.కాగా డిసిఎం వాహనంలో ఒరిస్సా రాష్ట్రం,మలకారి జిల్లా, అలివెల్లి గ్రామం నుంచి అక్రమంగా గంజాయిని తీసుకువస్తున్నారు.సమాచారం అందుకున్న పోలీసులు బుధవారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో బండ్లగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓఎస్ ఫంక్షన్ హాల్ రహదారిలోపట్టుకున్నారు.వాహనాన్ని తనిఖీ చేయగా

సౌత్ ఈస్ట్ జోన్ డిసిపి ఎస్.చైతన్య కుమార్ కేసుకు సంబంధించిన వివరాలు వెల్లడిస్తున్న దృశ్యం

అందులో రెండు కోట్ల రూపాయలు విలువ గల 908 కేజీల గంజాయి లభించింది.గంజాయితో పాటు ఇరవై ఐదు వేల నగదు,డిజిఎం వాహనం,నాలుగు సెల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గంజాయి, వాహనం ,సెల్ ఫోన్లు కలిసి రెండు కోట్ల,డబ్బై లక్షల రూపాయలు విలువ ఉంటాయని డిసిపి సాయి చైతన్య తెలిపారు.వాహనంలో గంజాయిని తీసుకెళ్తున్న గోల్కొండకు చెందిన డ్రైవర్ మహ్మద్ కలీముద్దీన్ (32).అంబర్ పేట్‌కు చెందిన షేక్ సోహెల్ (23),మహ్మద్ అఫ్జల్ (25)లను

సోనుసింగ్‌పై దాడి చేసిన నిందితులను శిక్షించాలి

పోలీసుల అదుపులో కొత్తకాపు రవీందర్‌రెడ్డి, నిరంజన్ యాదవ్

సైదాబాద్, అక్టోబరు 23 ప్రభాతవార్త: గో రక్షకుడు సోను సింగ్‌పై కాల్పులు జరిపిన నిందితుడిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ బిజెపి అధిష్టానం పిలుపు మేరకు ఛలో డిజిపి ఆఫీస్ కార్యక్రమం సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొత్తకాపు రవీందర్‌రెడ్డి, భాగ్యనగర్ జిల్లా బిజెపి అధ్యక్షుడు నిరంజన్ యాదవ్‌లను పోలీసులు అదుపులోకి తీసుకుని బేగంపేట పోలీస్ స్టేషనకు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో గో రక్షకులపై దాడులు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

ఉప్పల్ తహసీల్దార్‌గా పూల్‌సింగ్ చౌహాన్

ఉప్పల్ మండల కొత్త తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన పూల్ సింగ్ చౌహాన్ దృశ్యం.

ఉప్పల్, అక్టోబరు 23 ప్రభాతవార్త : ఉప్పల్ మండల తహసీల్దార్‌గా పూల్‌సింగ్ చౌహాన్ నియమితులైయ్యారు. ఇక్కడ తహసీల్దార్‌గా పనిచేస్తున్న టి.వాణిరెడ్డి బాచుపల్లికి బదిలీ కాగా ఆమె స్థానంలో అక్కడ పనిచేస్తున్న పూల్‌సింగ్‌ను ఉప్పల్ తహసీల్దార్‌గా నియమించారు. ఈ సందర్భంగా గురువారం కొత్త తహసీల్దార్ పూల్ సింగ్ చౌహాన్ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో తహసీల్దార్ పూల్‌సింగ్ చౌహాన్ మాట్లాడుతూ ఉప్పల్ మండల పరిధిలోని ప్రజలు తమ సమస్యలపై నేరుగా కలిసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతామని తెలిపారు. ఈ సందర్భంగా కొత్తగా వచ్చిన తహసీల్దార్ పూల్‌సింగ్ చౌహాన్‌ను పలువురు ఉద్యోగులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

రూ. 10లక్షలతో డ్రైనేజీ పనులు ప్రారంభం

డ్రైనేజీ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బీఎల్ఆర్

నాచారం, అక్టోబర్ 23 ప్రభాతవార్త : నాచారం రాఘవేంద్ర నగర్ లో సుమారు రూ. 10 లక్షల వ్యయంతో నిర్మించనున్న భూగర్భ డ్రైనేజీ పనులను గురువారం ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానికులతో పాటు నాయకులు మక్తల్ శేఖర్ గౌడ్, సంఘం యాదగిరి, సురేందర్ గౌడ్, వెంకటరెడ్డి, విలాస్ రెడ్డి, ప్రవీణ్, రామ్ రెడ్డి, నర్సింగ్ రావు, సంతోష్, తిరుమలరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జగన్ గౌడ్, జోగేశ్వరరావు, శివానంద్ తదితరులు పాల్గొన్నారు.

గ్యార్మీ ఉత్సవాలకు హాజరైన ఎంపీఆర్

ఉత్సవాల్లో పాల్గొన్న మందముల పరమేశ్వర్ రెడ్డి

నాచారం, అక్టోబర్ 23 ప్రభాతవార్త :

నాచారం లోని ఇందిరానగర లో జరిగిన గ్యార్మీ ఉత్సవాలకు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్‌రెడ్డి హాజరయ్యారు. నాచారం డివిజన్‌లోని ఇందిరా నగర్‌లో రాత్రి అంజద్, కుదుస్ ఆధ్వర్యంలో గ్యార్మీ ఉత్సవాలు జరిగాయి. ఈ ఉత్సవాలకు ఎంపీఆర్ ముఖ్య అతిథిగా హాజరై నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు శ్రీకాంత గౌడ్,వాసు,సూర్య ప్రకాష్ రెడ్డి, ,జీ కృష్ణ రెడ్డి, మెతుకు శ్రీనివాస్ రెడ్డి, నూతనకంటిరాజు,మహేష్ యాదవ్,కృష్ణ యాదవ్, మామిడాల సంతోష్ రెడ్డి. నెమలి సునీల్ రెడ్డి,సుధాకర్ రెడ్డి.రమేష్ గౌడ్,శ్రీనివాస్ రెడ్డి,గోలి శ్రీనివాస్ రెడ్డి, బాలరాజ్,అబ్రహాం నాచారం కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

జలమండలిలో పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి : పోల్కం శ్రీనివాస్

ఆర్. కృష్ణయ్య సన్మానిస్తున్న పోల్కం శ్రీనివాస్ తదితరులు

మలక్ పేట ,అక్టోబర్ 23, ప్రభాతవార్త:

జలమండలిలో పెండింగ్ లో ఉన్న బకాయిలను వెంటనే చెల్లించాలని తెలంగాణ జలమండలి కాంట్రాక్టర్స్ అసోసియేషన్ జేఏసీ మీడియా ఇన్చార్జ్ సెక్రెటరీ పోల్కం శ్రీనివాస్ పేర్కొన్నారు. చిన్న చిన్న పాత పెండింగ్ బకాయిలను చెల్లించడంలో జలమండలి ఎండి బీసీలను వేధిస్తున్నారని ఆయన ఆరోపించారు. దీపావళి పండుగను పురస్కరించుకొని రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్యను పోల్కం శ్రీనివాస్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలతో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జలమండలిలో బీసీల పాత బకాయిలను చెల్లించాలని ఆర్. కృష్ణయ్య దృష్టికి తీసుకువచ్చారు. ఈ అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జలమండలి ఎం డి అశోక్ రెడ్డిల దృష్టికి తీసుకువెళ్లి పాత బకాయిలను విడుదల చేసే విధంగా బీసీలకు న్యాయం చేస్తామని ఆర్ కృష్ణయ్య హామీ ఇచ్చారని పోల్కం శ్రీనివాస్ వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉప్పల్, నారపల్లి ఎలివేటెడ్ కారిడార్‌కు మోక్షం లభించేనా..?

-ఏళ్ల తరబడి సాగుతున్న నిర్మాణం
- వాహనదారుల అవస్థలు

ఉప్పల్‌లో నిర్మిస్తున్న ఎలివేటెడ్ కారిడార్ పనులు నత్తనడకన సాగుతున్న దృశ్యం.

గుంతలమయంగా మారిన వరంగల్ జాతీయ రహదారి దృశ్యం.

ఉప్పల్, అక్టోబరు 23 ప్రభాతవార్త : ఉప్పల్ నుంచి నారపల్లి వరకు నిర్మిస్తున్న ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ పనులు నత్తనడక సాగుతున్నాయి. పనులు చేపడుతున్న కాంట్రాక్ట్ సంస్థ దివాళా తీయడంతో ఇటీవల కేంద్ర ప్రభుత్వం కాంట్రాక్ట్ రద్దు చేసి మరో సంస్థకు అప్పగించింది. దీనిపై గతంలో రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సైతం పనులు కొత్త వారితో పనులు త్వరగా పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చారు. దసరా నాటిని కారిడార్ పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అయితే ఇంత వరకు పనులు సక్రమంగా సాగడం లేదు. వివరాలు ఇలా ఉన్నాయి. ఉప్పల్ నుంచి నారపల్లి వరకు కొత్తగా ఎలివేటెడ్ కారిడార్ నిర్మించాలని 2018లో అప్పటి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ చేతుల మీదుగా పనులను ప్రారంభించారు. రామంతాపూర్ పబ్లిక్ స్కూల్‌లో లాంచనంగా పనులు ప్రారంభించి రెండేళ్లలో పూర్తి చేస్తామని అప్పట్లో కేంద్ర మంత్రి ప్రకటించారు. అయితే ఈ పనులను ఎపికి చెందిన మాజీ ఎంపికి చెందిన గాయత్రి కన్‌స్ట్రక్షన్ సంస్థ దక్కించుకుంది. సుమారు 7 కి.మీ పరిధిలో నిర్మిస్తున్న ఈ కారిడార్ పనులను సుమారు రూ.600 కోట్లతో కేంద్ర రహదారుల మంత్రిత్వశాఖ నిర్మిస్తుంది. భూసేకరణ పనులు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టగా, నిర్మాణ పనులను కేంద్ర ప్రభుత్వం టెండర్ ద్వారా గాయత్రి సంస్థకు అప్పగించారు. అయితే ఆరేళ్లు గడిచినా పనులు నత్తనడనక సాగుతుండడంతో యాదాద్రి, వరంగల్ రహదారిలో ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. గాయంత్రి సంస్థ 25 శాతం తక్కువకు టెండర్లు దక్కించుకోగా, 2020 జూలైలోనే పనులు పూర్తి చేయాల్సి ఉంది. మధ్యలో గుత్తెదారు సంస్థ దివాళ తీయడంతో పనులు ఆగిపోయాయి. దీంతో ప్రయాణికులకు కష్టాలు ప్రారంభం అయ్యాయి. ఇరుగ్గా ఉంటే ఈ రహదారిపై పిల్లర్లు మాత్రమే నిర్మించి వదిలివేశారు. కొంత దూరం వరకు మాత్రమే పైవంతెన పూర్తి చేశారు. వేల సంఖ్యలో వాహనాలు ప్రయాణించే ఈ రహదారి విషయంపై ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోకపోవడంతో స్థానికులు నిత్యం నరకయాతన అనుభవిస్తున్నారు. తాత్కాలిక మరమ్మతులతో అధికారులు నెట్టుకుని వస్తున్నారు తప్పా పూర్తి స్థాయిలో పనులు చేసేందుకు ఆసక్తి చూపడం లేదనే విమర్శలు వస్తున్నాయి. వర్షాలు కురిసిన సమయంలో ఈ రహదారిలో ప్రయాణం అంటేనే ప్రజలు హడలిపోతున్నారు.

పార్టీ నేతల పరస్పర ఆరోపణలు :

ఇటీవల జరిగిన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో అన్ని ప్రధాన పార్టీలు ఎలివేటెడ్ కారిడార్‌ను ప్రచార అస్త్రంగా వాడుకున్నారు. కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం వల్లే పనులు ఆలస్యం అవుతున్నాయని బిఆర్ఎస్ నేతలు ఆరోపించగా, రాష్ట్ర ప్రభుత్వం సహకరించడం లేదని బిజెపి నేతలు విమర్శలు గుప్పించారు. బిఆర్ఎస్, బిజెపి ఇద్దరి వల్లే పనులు సాగడం లేదని కాంగ్రెస్ నేతలు విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టినందున ఈ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని పలువురు కోరుతున్నారు. ఈ పనుల కారణంగా ఇప్పటి వరకు రోడ్డు ప్రమాదాలు జరిగి 30 మంది వరకు ప్రాణాలు కోల్పోయారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్ట్ విషయంలో ఆలోచించి వెంటనే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

నత్తనడకన సాగుతున్న పనులు :

ఉప్పల్, నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ పనులు నత్తనడకన సాగుతున్నాయి. ఆర్అండ్‌బి అధికారులు, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం కారణంగా ఈ రహదారిలో వర్షం నీటి కారణంగా గుంతలు ఏర్పడి ప్రయాణికులు నరకం అనుభవిస్తున్నారు. కొద్ది రోజుల నుంచి దుమ్ము, దూళితో ప్రజలు అవస్థలు పడుతున్నారు. కొద్దిపాటి వర్షానికే రోడ్లు బురదమయంగా మారుతున్నాయి. రూ.600 కోట్లతో చేపట్టాల్సిన పనిని సుమారు రూ.430 నుంచి 450 కోట్లతో చేస్తామని ఎల్1గా నిలిచిన గాయత్రి సంస్థ ప్రభుత్వంతో అప్పట్లో ఒప్పందం చేసుకుంది. తక్కువ రేటుకు పనులు చేపట్టడంపై అప్పట్లోనే పలు కథనాలు వినిపించాయి. ప్రస్తుతం కాంట్రాక్ట్ సంస్థ దివాళా ప్రక్రియలో ఉండడంతో కేంద్ర ప్రభుత్వం ఇటీవల దీనిని రద్దు చేసి మరో సంస్థకు అప్పగించింది. ఇంకా 58 శాతం పనులు పెండింగ్‌లో ఉండడంతో పనులు చేసేందుకు ఏడాదిన్నర గడువు పట్టే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఏది ఏమైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి కారణంగా ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. అధికారులు స్పందించి పనులు త్వరగా పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం

మల్కాజిగిరి అక్టోబర్ 23, ప్రభాతవార్త.

వృద్ధులు, వితంతువులు ,ఒంటరి మహిళలు వికలాంగుల పెన్షన్స్ పెంచినవి వెంటనే ఇవ్వాలని గత 5"సం.ల నుండి పెండింగ్ లో ఉన్న పెన్షన్స్ తక్షణమే విడుదల చేయాలనీ విలాంగులకు ఆర్ టి సీ బస్సులో ఉచిత సౌకర్యం కల్పించాలని అంత్యోదయ కార్డు ద్వారా 35.కి లోల భయ్యం ఇవ్వాలని 5 శాతం జి ఓ ప్రకారం ఇండ్లు ఇండ్లు మంజూరు చేయాలనీ 33 డిమాండ్స్ పరిష్కరించాలని హైదరాబాద్ గాంధీ భవన్ ముట్టడించారు. మంద క్రిష్ణ మాదిగ ,వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ రాష్ట్రీయ పిలుపు మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన డిమాండ్స్ నరవేర్చాలని ధర్నా నిర్వహించారు.కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు అమలు చేయడంలో విఫలం అయిందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షులు ఎన్. వినయ్ అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు అయి 2" సం. లలో 20 నుండి 25 కేబినెట్ మీటింగ్స్ పెట్టిన ఆ మీటింగులో పెన్షన్స్ విషయం ప్రస్థావించకపోవడం చాలా బాధాకరం.

ఇకనైనా స్పందించి పెంచిన పెన్షన్స్ వెంటనే విడుదల చేసి పెండింగ్లో ఉన్న పెన్షన్స్ వెంటనే మంజూరు చేయాలనీ డిమాండ్ చేస్తున్నాం లేని యెడల రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం తప్పదాని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో జాతీయ కోరికామిటి ఛైర్మెన్ ఎల్. గోపాల్ రావు కోరికామిటి వైస్ ఛైర్మెన్ అందే. రాంబాబు రాష్ట్ర అధ్యక్షులు కళ్ళ. జంగయ్య జిల్లా అధ్యక్షులు విఎచ్‌పిఎస్ నాయకులు పాల్గొన్నారు

జర్నలిస్టు హెల్త్ కార్డులు చూపిస్తే అవమానిస్తున్నారు : ఎంపీ ఈటల రాజేందర్

ఎల్.బి.నగర్, అక్టోబర్ 23 ప్రభాతవార్త:

ప్రబుత్వం జారీ చేసిన జర్నలిస్టు హెల్త్ కార్డులను చూపిస్తే ఆసుపత్రులలో అవమానిస్తున్నారని మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లా టియూడబ్ల్యూజే(ఐజెయూ) ఆధ్వర్యంలో గురువారం చైతన్యపురిలో రంగారెడ్డి జిల్లా టిడబ్ల్యూజే అధ్యక్షుడు ఎండి సలీం పాషా అధ్యక్షతన హెల్త్‌క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ జర్నలిస్టులకు బయటికి వెళ్లినప్పుడు అత్యంత గౌరవం ఉంటుందని, కానీ ఇంటి ఖర్చులు కూడా లేని పరిస్థితిలో చాలామంది ఉన్నారన్నారు. వెండి తెరమీద మెరుపుల జీవితాలు ఎలా కనిపిస్తాయో జర్నలిస్టుల జీవితాలు కూడా అంతే అని, వ్యవస్థను కాపాడటంలో జర్నలిస్టుల పాత్ర మరువలేనిదన్నారు. విజ్ఞానవంతులైన జర్నలిస్టులు ఇంటిజాగ కావాలని అడిగినప్పటికీ, ప్రబుత్వాలు మాట ఇస్తున్నాయి తప్ప ఆచరణలో పెట్టడం లేదన్నారు. తాను ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు జర్నలిస్టులకు హెల్త్‌కార్డులు ఇచ్చామని, సంక్షేమం కోసం నిధులు కేటాయించామని, అది కూడా మూన్నాళ్ళ ముచ్చటే అయిందన్నారు. జర్నలిస్టు హెల్త్‌కార్డులు ఉన్నా వారికి వైద్య చికిత్స అందడం లేదని, ప్రబుత్వం వెంటనే సంపూర్ణ చికిత్స అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రెస్‌అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ప్రబుత్వ పరంగా హెల్త్‌కార్డు, ఇతర పథకాలు జర్నలిస్టులకు అందేలా చూడాలని కోరారు. ఎమ్మెల్సీ బొగ్గారపు దయానందగుప్తా

జర్నలిస్టులకు కార్డు అందజేస్తున్న ఎంపీ ఈటెల రాజేందర్, దయానంద్‌గుప్తా, శ్రీనివాస్‌రెడ్డి

మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని, భవిష్యత్తులో ఏ కార్యక్రమాలు చేసినా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరాత్‌అలీ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం కోసం యూనియన్ పాటు పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రామ్‌రెడ్డి,రెడ్డి సంఘం రాష్ట్ర కన్వీనర్ బద్దూరి వెంకటేశ్వర రెడి, కార్పొరేటర్లు రంగా నరసింహగుప్త, వెంకటేశ్వర్ రెడ్డి, లిఖితస్ దయాగ్నటిక్ సెంటర్ ఎండి డాక్టర్ ఏవి.నాయుడు, టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి, నేషనల్ కౌన్సిల్ సబ్యులు టి.ప్రవీణ్‌కుమార్, ఐజెయు సబ్యుడు ప్రవీణ్‌కుమార్, రాధాకిషన్, సంరెడ్డి శశిపాల్‌రెడ్డి,కటకం సుభాష్, సత్యనారాయణ, నరసింహా, శేఖర్, శ్రీనివాస్, శ్యామ్‌ప్రసాద్, ఆవంచ సురేందర్, మల్లేష్ యాదవ్, జగన్, జంగయ్య, ఆంజనేయులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత క్షీణించిన శాంతిభద్రతలు : బిజెపి

సరూర్‌నగర్, అక్టోబర్ 23 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రోజు రోజుకు శాంతి భద్రతలు క్షీణిస్తున్నాయని బిజెపి నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. గోరక్షకుడు ప్రశాంత్ సింగ్‌పై కాల్పులు, కానిస్టేబుల్ హత్య తదితర ఘటనలను నిరసిస్తూ గురువారం మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని మల్లాపూర్‌లో బిజెపి ఆధ్వర్యంలో ఎంఐఎం గుండాల దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో మజ్లిస్ దౌర్జన్యాలు పెరిగాయని ఆరోపించారు. గతంలో బిఆర్ఎస్ పాలనలో మాదిరిగానే కాంగ్రెస్ పాలనలో కూడా ఎంఐఎం ఆగడాలు పెరిగాయని వారన్నారు. హిందువులపై జరుగుతున్న దాడులను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవాలనీ గోరక్షకుడు ప్రశాంత్ సింగ్‌పై కాల్పులకు పాల్పడ్డ ఇబ్రహీంపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కాగా మల్లాపూర్‌లో ఆందోళనలకు దిగిన కార్పొరేషన్ బిజెపి అధ్యక్షుడు రాళ్ళగూడెం రామకృష్ణారెడ్డి తదితరులను బాలాపూర్ పోలీసులు అరెస్టు

మల్లాపూర్‌లో మజ్లిస్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బిజెపి నాయకులు

చేసి తర్వాత విడిచిపెట్టారు. బిజెపి నిరసన కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు గుర్రం మల్లారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు పోరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి మద్ది రాజశేఖర్‌రెడ్డి, నాయకులు గౌర శ్రీనివాస్, కొంతం మురళీధర్‌రెడ్డి కళ్లెం లక్ష్మారెడ్డి, నవారు శ్రీనివాస్ రెడ్డి, రేసు నర్సింహారెడ్డి, క్యారగారి అరవింద్‌కుమార్, సైదులు, కుమార్, చైతన్య, ప్రవీణ్‌గౌడ్, కిరన్, రామాచారి, యాదిరెడ్డి, భువనచంద్ర, లక్ష్మీ నారాయణ, నర్సింహ తదితరులతో పాటు యువమోర్చా కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రాండ్ పేరెంట్స్ ప్రాధాన్యతను గుర్తించి వారిని ఆదరించాలి

బ్రైటెన్ బ్లూమ్స్ స్కూల్ డైరెక్టర్లు జ్యోత్స్న, మాలతి

సరూర్‌నగర్, అక్టోబర్ 23 ప్రభాతవార్త: మానవ సంబంధాలు క్రమంగా తగ్గుతున్న నేటి సమాజంలో గ్రాండ్ పేరెంట్స్ (తాతయ్యలు, నానమ్మలు, అమ్మమ్మల) ప్రాధాన్యతను బాల్యం నుండే విద్యార్థులకు తెలియజేయాలని బడంగ్‌పేట్ బ్రైటెన్ బ్లూమ్స్ స్కూల్ డైరెక్టర్లు జ్యోత్స్న, మాలతిలు పిలుపునిచ్చారు. బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ చౌరస్తా సమీపంలోని బ్రైటెన్ బ్లూమ్స్ స్కూల్‌లో గురువారం గ్రాండ్ పేరెంట్స్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన విద్యార్థులకు సంబంధించిన పలువురు గ్రాండ్ పేరెంట్స్‌లతో కలిసి వారు జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం డైరెక్టర్లు మాట్లాడుతూ కుటుంబంలోనే కాకుండా సమాజంలో గ్రాండ్ పేరెంట్స్‌కు ప్రత్యేకమైన ప్రాముఖ్యత ఉండాల్సిన అవసరం ఉందని అన్నారు. వారి అనుభవాలు, ఆలోచనలు నేటి తరాల వారికే కాకుండా భావి తరాల వారికి ఉపయోగపడతాయని వారు తెలిపారు. సమాజం ఎంత

గ్రాండ్ పేరెంట్స్‌ను సన్మానిస్తున్న బడంగ్‌పేట్ బ్రైటెన్ బ్లూమ్స్ స్కూల్ డైరెక్టర్లు జ్యోత్స్న, మాలతి

అభివృద్ధి చెందుతున్నా గ్రాండ్ పేరెంట్స్‌ను నిర్లక్ష్యం చేయకుండా వారిని ఆదరించాలని వారు కోరారు. కాగా వేడుకల సందర్భంగా గ్రాండ్స్ పేరెంట్స్‌తో సరదాగా ఆటల కార్యక్రమాన్ని నిర్వహించారు. దీంట్లో పలువురు ఉత్సాహంగా పాల్గొన్నారు. పాఠశాల ఆధ్వర్యంలో గ్రాండ్ పేరెంట్స్‌ను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రావ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి గ్రాండ్ పేరెంట్స్ పాల్గొన్నారు.

మాగంటి సునీతకు మద్దతుగా ఎమ్మెల్యే మల్లారెడ్డి ,మాజీ మేయర్ ప్రచారం

జూబ్లీహిల్స్‌లో మాగంటి సునీతమ్మకు మద్దతుగా మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి

మేడిపల్లి ,అక్టోబర్ 23 ప్రభాతవార్త ; జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపినాథ్ మద్దతుగా రహమత్ నగర్ డివిజన్ ప్రచారంలో మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి, పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి , బిఆర్ఎస్ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి ఘట్కేసర్ బిఆర్ఎస్ అధ్యక్షులు బండారి శ్రీనివాస్ గౌడ్ , మాజీ కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్ రెడ్డి,కొల్తూరి మహేష్ సీనియర్ నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, కిరణ్ నాయక్,, సాయి, లోకేష్, పాల్గొని కారుగుర్తుకి ఓటు వేసి మాగంటి సునితమ్మను గెలిపించాలని అభ్యర్థించారు.

ఆల్ ఇండియా హ్యాండ్లూమ్,హ్యాండిక్రాఫ్ట్ మేళా ప్రారంభం

ఆల్ ఇండియా ఎగ్జిబిషన్ మేళాలో చీరలు కొనుగోలు చేస్తున్న మహిళలు

వనస్థలిపురం అక్టోబర్23,ప్రభాతవార్త

వనస్థలిపురం లోని హుడా కమ్యూనిటీ గ్రౌండ్‌లో ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ అండ్ హ్యాండి క్రాఫ్ట్ మేళా ప్రారంమైనది. ఈ మేళా లో చేనేత కళాకారులు తయారుచేసిన మంగళగిరి, ఉప్పాడ, వెంకటగిరి చీరలు,భాగల్పూర్,డిజైనర్ చీరలు,ఖాధి మెటీరియల్, వన్ గ్రామ్ గోల్డ్,కొండపల్లి బొమ్మలు, జైపూర్ బెడ్ షీట్స్ తదితర ఖాదీ వస్త్రాలు సరసమైన ధరలకు అందుబాటులో ఉన్నాయి. మేళా లో కళాకారులు తయారుచేసిన చీరలు, కొండపల్లి బొమ్మలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. ఈ మేళా కొద్దిరోజులు మాత్రమే సందర్శకులకు అందుబాటులో ఉంటుందని మేళా నిర్వాహకులు అక్బర్ అలీ తెలిపారు.

ఐకమత్యానికి ప్రతీకగా సదర్ ఉత్సవాలు : ఎమ్మెల్యే మర్రి

నేరేడ్‌మెట్, అక్టోబర్ 23,ప్రభాతవార్త

సమాజంలో ఐకమత్యం, సోదరభావానికి ప్రతీకగా సదర్ ఉత్సవాలు నిలుస్తాయని మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఓల్డ్ నేరేడ్‌మెట్, వినాయక్‌నగర్ కూడళ్లలో యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సదర్ ఉత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.దున్నరాజులకు పూజలు చేసి, యాదవ కుటుంబ సభ్యులతో కలిసి నృత్యం చేస్తూ ఉత్సవ ఆనందాన్ని పంచుకున్నారు.ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ సదర్ ఉత్సవాలు యాదవ సమాజ ఆచారసాంప్రదాయాలకు ప్రతీకగా ఉండటమే కాకుండా సమాజంలో ఐకమత్యానికి, సోదరభావానికి ప్రతీకగా నిలుస్తున్నాయి. కార్యక్రమంలో బద్దం పరుశురాం రెడ్డి, జేవీసీ వెంకన్న, మేకల రాము యాదవ్, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, తులసి సురేష్, హేమంత్ రెడ్డి, సంపత్ యాదవ్, మారె డ్డి రాజశేఖర్ రెడ్డి, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కాలనీ సమస్యలపై కార్పొరేటర్ పాదయాత్ర

ఎల్.బి.నగర్, అక్టోబర్ 23 ప్రభాతవార్త:

కాలనీలో పర్యటిస్తున్న ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి

కాలనీలో విడతల వారీగా సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని గడియారం డివిజన్ కార్పొరేటర్ బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్‌రెడ్డి గురువారం మార్నింగ్ వాక్ చేశారు. సాహితి నగర్‌కాలనీలో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సాహితినగర్ కమ్యూనిటీ హాల్‌కు అదనంగా ఒక ఫ్లోర్ నిర్మించాలని, గుంతలు పడిన రోడ్లను ప్యాచ్ వర్క్ చేయాలని, రోడ్లపై పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించాలని కాలనీ వాసులు విజ్ఞప్తి చేశారు. అందుకు స్పందించిన కార్పొరేటర్ ఇంజనీరింగ్ విభాగం అ